## ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్

మెహెరాబాద్‌లో ఆంధ్రా రెస్ట్‌హౌస్‌కు 2008 అక్టోబర్ 9న శంఖుస్థాపన జరిగిన సంగతి బాబా ప్రేమికులందరికీ తెలుసు. **కేవలం మూడు నెలల వ్యవధిలో జనవరి 9న ఆంధ్రా రెస్ట్‌హౌస్‌కు స్లాబ్ వేయడం పూర్తయ్యిందని సమాచార భోగట్టా.** చురుకుగా నిర్మాణంలో వున్న ఆంధ్రా రెస్ట్‌హౌస్‌కు తమ విరాళాలు సాధ్యమైనంత తొందరగా పంపి సత్వరం పనులు పూర్తయ్యేలా సహకరించమని బాబా ప్రేమికులందరికి శ్రీ వై.ఎస్.రావు, కార్యదర్శి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జీవిత సభ్యత్వం రూ.25 వేలు విరాళంగా ఇచ్చిన దంపతులకు వారి జీవిత కాలంలో రెస్ట్‌హౌస్‌లో వసతి సౌకర్య కల్పనలో అధిక ప్రాధాన్యత ఇవ్వడమౌతుందని శ్రీ రావు తెలిపారు. బ్యాంకు చెక్కులు డిడి రూపంలో పంపగోరువారు శ్రీ వై.సుబ్రహ్మణ్యేశ్వర రావు పేరున మాత్రం పంపగోర్తున్నారు. మరో రెండునెలలలో లక్ష్యం మేరకు పనులు పూర్తికగలవని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు: వై.ఎస్.రావ్, ఫోన్: 98481-11671 సంప్రదించగలరు.

## మెహెర్‌బాబా మూవింగ్ మీడియా

ఆడియో సీ.డిలు క్యాసెట్ల రూపకల్పనలో అందవేసిన వ్యక్తిగా బాబా ప్రేమికు లందరికీ పరిచయమున్న సుధాకర్ భార్గవ్, మెహెర్‌బాబా మూవింగ్ మీడియా సంస్థ తరపున 40వ అవతారుని అమరతిథి సందర్భంగా మూడు క్రొత్త ఆడియో ఆల్బంలు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. 1) పండుగమ్మ పండుగే, 2) వందనం, 3) బాబా ఆన్ ఫ్లూట్ (2వ భాగం) 'సైలెన్స్' పేరిట మూడు క్రొత్త ఆడియో ఆల్బంలు విడుదల చేస్తున్నట్లు వీటి వెల ఒక్కొక్కటి విడిగా రూ.50/- గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

కాగా ముందుగా ఆడియో క్యాసెట్లు, సిడిలు కొనుగోలు చేసేవారికి, ప్రత్యేక బహుమతులు అందజేయనున్నామని శ్రీ సుధాకర్ భార్గవ్ అన్నారు. **ఈలపాట** గంధర్వుడు శివప్రసాద్, హైదరాబాద్ వారిచే ఈలపాటలతో అవతారుని పాటలు రికార్డు చేయించాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీ సుధాకర్ భార్గవ్ 040-23532552/ 9392429067 సంప్రదించగలరు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/ RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 7 సంచిక:10 హైదరాబాద్ 2009 జనవరి పేజీలు: 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-



# యాప్రాల్‌లో ఏకాహం

## 8-2-2009 రెండవ ఆదివారం

ఫిబ్రవరి 8వ తేది, ఆదివారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ సికింద్రాబాద్‌లోని ప్లాట్ నెం.32, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, సికింద్రాబాద్ - 500 087, (ఫోన్- 99595-53218) అవతారుని ఏకాహం ఏర్పాటు చేయడమైంది. దయచేసి బాబా ప్రేమికులందరూ వీలుచూసుకుని ఈ ఏకనామంలో పాల్గొనవల్సిందిగా శ్రీ మల్లాది కృష్ణానంద్ కోరుతున్నారు.

యాప్రాల్ చేరుటకు సికింద్రాబాద్ నుండి ప్రతి ఐదు నిముషాలకు బస్సు సౌకర్యం 24, 24బి (స్టేజి వాటర్ ట్యాంక్, ఆంధ్రాబ్యాంక్) కలదు.

# మెహెరాబాద్‌కు రూట్

హైదరాబాద్ నుండి మెహెరాబాద్‌కు మీ సొంత కారులో వెళ్ళాలనుకున్నారా? ఐతే ఆ రూటు వివరాలు ఇలా వున్నాయి. దయచేసి పరిశీలించండి.

హైదరాబాద్ - పూనే- ఎన్.హెచ్.9 రహదారిలో ముందుగా కూకట్‌పల్లి, బి.హెచ్.ఇ.ఎల్. పఠాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, హుమ్నాబాద్, ఉమర్‌గాం, నల్‌దుర్గ్, తుల్జాపూర్, ఉస్మానాబాద్ నుండి భీడ్ గ్రామానికి వెళ్ళే దారిలో భీడ్ కంటే ముందుగా- సుమారు 20 కి.మీ. ముందు 'భూమ్' గ్రామానికి వెళ్ళే రహదారిలో వెళ్తూ వయా జాంకడ్, అహ్మద్‌నగర్‌లకు చేరి, అహ్మద్‌నగర్ - దోండ్- రాష్ట్ర రహదారిలో నగర్ నుండి ఐదు కి.మీ దూరంలో మెహెరాబాద్ బాబా సమాధి వుంది.

హైదరాబాద్ నుండి మెహెరాబాద్ సుమారు 535 కిలోమీటర్లు. 10 గంటల పైబడి ప్రయాణం వుంది. ఇవికాక మరో రెండు మార్గాలున్నాయి. కాని ఈ మార్గం చాలా అనువైనదిగా చెప్పుకోవచ్చు. ఇటీవల పలువురు ప్రేమికులు మెహెరాబాద్‌కు కారులో వెళ్ళే రహదారి వివరాలు అడుగుతున్నారు. వారి విజ్ఞప్తులకు మన్నించి పలువురికి సౌలభ్యంగా ఈ వివరాలు ఇవ్వడమైంది.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





# మెహెర్ సందేశం

**మనస్సులోనికి ఎలాంటి ఆలోచనలు దరిరానీయకుండా కనీసం 12 సెకండ్లు అదుపులో పెట్టగలిగితే ఆధ్యాత్మిక ఉన్నతి సాధించగలరు**

**- మెహెర్‌బాబా**

*If anyone can consciously keep thoughts silent for even 12 seconds he would achieve a very advanced spirtitual state*

*- Meher Baba*

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

వ్యవస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

# లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. అవతారుని 40వ అమరతిథి 6-17
3. నివాళి 18
4. నీ పాదరేణులకు నీవే దిక్కు 19
5. లార్డ్ మెహెర్ 20-25
6. జమా-ఖర్చులు 26-28
7. మెహెర్ నిలయం 30-33
8. మా మాటలు 34-37
12. జీవిత సభ్యులు 38

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# మెహెర్‌బాబా వెబ్‌సైట్

మెహెర్‌బాబా మాసపత్రిక **www.srimeherbaba.com** లో ప్రతినెలా 20వ తేదీకల్లా వెబ్‌సైట్‌లో వుంటుంది. గతనెల సంచికలూ వెబ్‌లో సందర్శించవచ్చు.

అమెరికాలో వుంటున్న డాగం సంతోష్ ఏమంటున్నారంటే– నాకిక పత్రికను పోస్టులో పంపడమెందుకని అడుగుతున్నారు. ప్రతినెలా వెబ్‌లో కలర్ పేజీల్లో మెహెర్‌బాబాను చూసుకుంటున్నానంటున్నారు. ఐనాకూడా మావంతుగా పత్రికను క్రమంతప్పకుండా పోస్టు చేయదలిచామనుకోండి.

ప్రపంచంలో ఏమూలనున్నా మెహెర్‌బాబా పత్రికను వీక్షించవచ్చు. అలాగే మెహెర్‌బాబా మాసపత్రిక వార్షిక చందాదారులు, జీవిత సభ్యుల వివరాలు– వెబ్‌లో తప్పక సందర్శించండి!! మీ అభిప్రాయాలు పంపవల్సింది. **– ఎడిటర్**

## మెహెర్‌బాబా సెంటర్‌లు –డైరెక్టరీ

రాష్ట్రంలో పలు జిల్లాలలో గల మెహెరాబాబా సెంటర్‌లు– ఆయా సెంటర్‌ల పోస్టలు – అడ్రస్సులతోపాటు అధ్యక్షులు– కార్యదర్శుల – వివరాలు మార్చి 31 లోగా పంపవల్సిందిగా శ్రీ ఎన్.సూర్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు.

త్వరలో మెహెర్‌సెంటర్‌ల డైరక్టరీని ప్రచురించాలని తాము తలపెట్టినట్లు బాబా సెంటర్ల కార్యనిర్వాహక సభ్యులు దయచేసి సహకరించవల్సిందిగా శ్రీ నోరి కోరుతున్నారు. మరిన్ని వివరాలకు– ఎన్.సూర్యనారాయణ, మెహెర్ కోఠి, 4–7–297/ఎ, ఇసామియా బజార్, హైదరాబాద్ – 500 027. ఫోన్. 040–24617119

## మెహెరాబాద్‌లో స్టాలు

ప్రతి ఏడాది మాదరిగానే మెహెర్‌బాబా పత్రిక స్టాలు దిగువ మెహెరాబాద్‌లో ఏర్పాటు జరిగింది. బాబా ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవల్సింది!!

## విజ్ఞప్తి

అవతారుని అమరతిథికి మెహెరాబాద్ దాకా వెళ్ళలేని వారు వీలు చూసుకుని మీ దగ్గర్లోని బాబా సెంటర్‌ను సందర్శించండి!! అలాగే, పావన గోదావరీ తీరాన కొవ్వూరులో గల మెహెరస్థాన్‌ను సందర్శించండి.

మీరెక్కడున్నా జనవరి 31 మధ్యాహ్నం 12 గం॥ – 12.15 ని॥లలో మౌనంగా అవతారుని స్మరించండి!! అవతారుని దివ్యాశీస్సులు పొందండి.





సంపాదకీయం

# తరగని నిధి

**అహ్మద్‌నగర్ జిల్లాలోని మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా సమాధి వుంది.**

**జనవరి 30,31, ఫిబ్రవరి ఒకటో తేదీలలో మెహెర్‌బాబా అమరతిథి వేడుకలు అక్కడ ఘనంగా జరుగుతాయి. ప్రపంచం నలుమూలల నుండి ఎందరో బాబా భక్తులు – ప్రేమికులు మెహెరాబాద్‌లోని అమరతిథికి హాజరవుతారు.**

**ప్రియతమ తండ్రిగా మెహెర్‌బాబా అనంతమైన తరగని నిధిని తన సమాధిలో వుంచారు. ఈ నిధిలో ప్రతి బాబా ప్రేమికునికీ తగిన వాటా వుంది.**

**బాబా ప్రేమికులందరూ అమరతిథినాడు మెహెరాబాద్‌లోని బాబా సమాధిని సందర్శించి ప్రియతమ బాబా తమవాటాగా ఇచ్చే నిధిని అందిపుచ్చుకోమని ఇటీవల కొవ్వూరులో ఒక ప్రేమిక సహవాస్‌లో పాల్గొన్న బాబా ప్రేమికుడు, మెహెరాబాద్‌లో ఉంటున్న శ్రీ టోనీగ్రేస్ (యు.ఎస్.ఎ.) బాబా ప్రేమికులందరికీ పిలుపు ఇచ్చారు.**

**ఆయన మాటల్లో ఆలోచిస్తే ఎంతో అర్థం వుంది.**

**వీలు చూసుకుని తప్పక అవతారుని అమరతిథికి హాజరుకండి!!**

**కాని పక్షంలో ఏడాదిలో ఎప్పుడైనా వీలు చూసుకుని అవతారుని దివ్య సమాధిని దర్శించండి.**

**అనంతరం మెహెర్‌బాబా హెచ్చరించినట్లు తిరుగు ప్రయాణంలో మెహెరాబాద్ నుండి నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళవల్సింది.**

# అవతారుని 40వ అమరతిథి

## 2009 జనవరి, 31

అవతార్ మెహెర్‌బాబా భౌతికంగా మన మధ్యన లేరు.



కానీ, ఆయన తన భక్తులతో, ప్రేమికులతో నిత్య సహచరునిగా వున్నాడు. మెహెర్‌బాబాను ప్రేమించే వారికి, ఆయన్ని ఆరాధించే వారందరికీ ఆయన్ని పిలిస్తే ప్రతిక్షణం పలుకుతున్నాడు. మనస్సులో అనుకున్నదే తడవుగా వారికి మరింత చేరువగా వుంటున్నాడు.

1969 జనవరి 31న మెహెర్‌బాబా తన భౌతికదేహ త్యాగం చేశారు.

అనంతరం, మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో, అహ్మద్‌నగర్– డోండ్ రహదారిలోగల మెహెరాబాద్‌లో, చిన్న కొండపైన, మెహెర్‌బాబా సమాధివుంది. ఈ సమాధిని కూడా చాలా నిరాడంబరంగా 1920వ దశకంలోనే మెహెర్‌బాబా స్వీయ పర్యవేక్షణలో ముందుగానే నిర్మించారు.

2009 జనవరి 30,31 తేదీలలో బాబా ప్రేమికులు, భక్తులు అనేకమంది వేల సంఖ్యలో మెహెర్‌బాబా సమాధిని దర్శించుకుంటారు.

2009 జనవరి 31న మెహెర్‌బాబా 40వ అమరతిథి వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. బాబా భక్తులు అధికసంఖ్యలో వీలున్న వారందరూ జనవరి 30 నాటికే మెహెరాబాద్‌లోగల బాబా సమాధి ప్రాంగణానికి చేరతారు. జనవరి 30,31 ఫిబ్రవరి 1వ తేదీలలో మూడు రోజులు, ప్రత్యేక అమరతిథి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు.

కాగా, రాష్ట్రంలో కూడా పలు ప్రాంతాలలో, మెహెర్‌బాబా సెంటర్లలో జనవరి 31న అవతారుని అమరతిథి వేడుకలు జరుపుతారు.





# ప్రత్యేక వ్యాసం

మెహెరాబాద్‌దాకా వెళ్ళలేని వారు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో గల మెహెరస్థాన్‌కు, హైదరాబాద్‌లోనైతే ఈసామియాబజార్‌లోని కోఠి మెహెర్‌సెంటర్, లేదా జూబ్లిహిల్సు రోడ్డు నంబరు 36 చివరన గల జూబ్లి సెంటర్‌లకు బాబా ప్రేమికులు పెద్దఎత్తున హాజరవుతారు. అలాగే, రాష్ట్రంలో అన్ని జిల్లాలలో మెహెర్‌బాబా కేంద్రాలున్నాయి. అన్నింటా కూడా అమరతిథి వేడుకలు ఘనంగా జరుపుతారు. అవతార్ మెహెర్‌బాబా 1969 జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో భౌతిక దేహత్యాగం చేశారు. కాబట్టి మెహెర్‌బాబా భక్తులందరూ మెహెరాబాద్‌లోని బాబా సమాధి దగ్గర జనవరి 31న మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 వరకూ మౌనావతారుడు మెహెర్‌బాబాను స్మరిస్తూ– అందరూ మౌనంగా ఉంటారు. అదేవిధంగా అన్ని మెహెర్‌బాబా కేంద్రాలలో ఆ సమయంలో బాబా భక్తులు మౌనం పాటిస్తారు.

**ఏదేని కారణంగా, పని ఒత్తిడిలో బాబా కేంద్రాలకు వెళ్ళలేనివారు వారెక్కడ వున్నా జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 నిముషాల సమయంలో మెహెరుడిని తలుచుకుంటూ అవతారుని దివ్యాశీశ్శులు పొందగలరు. ఇదొక అరుదైన మహత్తర అవకాశంగా భావించవల్సింది.**

మెహెర్‌బాబా 1925 జూలై 10 నుండి మౌనంలో వున్నారు. మౌనంగా వుంటూనే ఆయన అనేక సందేశాలు సమస్త మానవాళి కోసం అందజేశారు. మౌనంగా వుంటూనే – ఆయన గాడ్ స్పీక్స్– **'భగద్వచనం'**– అనే గ్రంథం రాశారు. ఇప్పటికే అనేక దఫాలు పునర్ముద్రితమైన ఈ గ్రంథం, కనీసం ఒకసారైనా చదవమని బాబా తన భక్తులను కోరారు. ఈ గ్రంథాన్ని మహాత్మాగాంధీకి, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇలా పలువురు పెద్దలు– ప్రముఖులకు సయితం బాబా భక్తులు అందజేశారు. అన్ని బాబా కేంద్రాలలో భగవద్వచనం ప్రతులు లభ్యమవుతున్నాయి.

మెహెర్‌బాబా మానవ రూపంలో వచ్చిన సాక్షాత్తూ ఈ యుగావతారుడు. భగవంతుడు.

భగవంతుడు మానవరూపంలో మన మధ్యకు వచ్చినప్పుడు ఏ యుగంలోనైనా – భగవంతుడిని దరిచేరి, ఆదరించి, ప్రేమించిన వారి సంఖ్య పరిమితంగానే వుంటుంది.

## అనంతమైన భౌతిక బాధలు

మెహెర్‌బాబా సమస్తమానవాళి కోసం అనంతమైన భౌతిక బాధలు అనుభవించారు.

ఎన్నో సంవత్సరాలు ముందుగానే మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన దేహత్యాగం గురించి అనేక సంకేతాలు ఇచ్చారు.

1969 ఏప్రిల్ 10 నుండి జూన్ 10 వరకూ మూడు నెలలు పూనేలోని గురుప్రసాద్ భవనంలో తన దర్శనం - సహవాస్ తన ప్రేమికులకు ఇస్తానని మెహెర్‌బాబా ప్రకటించారు. కానీ, 1969 జనవరి నెలలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆయన దేహంలోని రక్తంలో యూరియా శాతం అనూహ్యంగా పెరిగింది. ఇది పరిశీలించిన వైద్యులు మెహెర్‌బాబాను తక్షణం వైద్య పరీక్షల నిమిత్తం పూనేలోని పెద్ద ఆసుపత్రికి తరలించాలని కోరారు. కానీ, మెహెర్‌బాబా అందుకు అంగీకరించలేదు. ఆయన దగ్గర అతి సన్నిహితంగా వుండే బాబా ప్రేమికులు బాబా మండలి సభ్యుల ఆవేదనను ఆయన సున్నితంగా తిరస్కరించారు.

**If you want me to drop this body, then take me to Poone!**

**Otherwise, don't talk of going there** అని బాబా సంజ్ఞలతో పూనేకి వెళ్ళడాన్ని వారించారు. అదేసమయంలో మండలివారిని బుజ్జగించే ధోరణిలో -తన దర్శన సహవాస్ విషయమై ప్రస్తావిస్తూ- నేను నా భక్తులకు, ప్రేమికులకు పడుకుని దర్శనమిస్తాను. అలాచేస్తే బాగుండదా?? అని ప్రశ్నించారు.

**"If I give my darshan to my lovers lying down, would there be anything wrong in that, He asked"** అలా ఏం లేదు బాబా. నీకు ఎలా వీలుగా వుంటుందో అదే మేమందరం కోరుకుంటాం అని, బాబా మండలి జవాబిచ్చారు.

1969 ఏప్రిల్ నుండి మూడు నెలల పాటు పూనేలో దర్శన - సహవాస్ నిర్వహిస్తామని సమాచారం అందరికీ పంపాం. బాబా ఆరోగ్య పరిస్థితి బాగాలేదు కదా! ఈ పరిస్థితుల్లో బాబా దర్శన కార్యక్రమం సాధ్యమవుతుందా? వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తే ఎలా వుంటుంది అని బాబా మండలి వారు ఆందోళన చెందుతుంటే,

ఇది గమనించిన అవతారుడు ఏమన్నారో తెలుసాండి!!

ఈ దఫా తానిచ్చే ఆఖరి దర్శనం చాలా విభిన్నమైంది. మౌనావతారునిగా తానిచ్చే ఈ దర్శనం చిట్ట చివరిది, అనన్య సామాన్యమైనదీను- అని బాబా నిర్ద్వందంగా ప్రకటించారు.

**"It will be different from all darshans, and it will be the last in silence. It will be the darshan of darshans unparalleled'.** అన్నారు.

ఇలాగే మరో సందర్భంలో "ఏమీ ఆలోచించకండి. బాధపడొద్దు. ఈ నెలాఖరు కల్లా (జనవరి 1969) అంతా బాగు- బాగు"- అని సందేశమిచ్చారు.





**Don't worry. All will be well by the end of this month**

ఈ మాటల్లో నిక్షిప్తమైన గూఢార్థం మెహెరుని సన్నిహితులు సయితం చివరిక్షణం దాకా గ్రహించలేదు.

జనవరి 10 నాటికి అవతారుని ఆరోగ్యం క్రమేణా క్షీణించసాగింది.

**I am God and I suffer for everyone, but if you go on serving me as conscientiously as you are now, I will get well** అని బాబా అన్నారు.

జనవరి 12 తర్వాత బాబా మండలి హాలులోకి రాలేదు. రోజురోజుకీ ఆయన ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. మండలి సభ్యురాలు డాక్టర్ గోహెర్ బాబాకు దగ్గరగా వుండి - వైద్య సేవలు అందజేసింది.

బాబా ఆరోగ్యం బాగాలేకున్నా- తన మండలి ప్రేమికుడు- భావూ కల్చూరీ జన్మదినం జనవరి 13న గుర్తుంచుకుని, ఆరోజున బాబా ఆయన్ని దగ్గరగా తీసుకుని, ప్రేమతో తన ఆలింగనం ఇచ్చారు.

మెహెరాబాద్‌లో జనవరి 14న సంక్రాంతి పండుగను

## చింతా త్రయం

విజయవాడ బాబా ప్రేమికులు, చింతా త్రయం- శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావు, శ్రీ మాణిక్యాలరావు ఈ ముగ్గురూ మెహెరాజాద్‌కు బాబా అనుమతితో **1969 జనవరి ఒకటో తేదీన** వెళ్ళారు. మెహెర్‌బాబాను దర్శించుకున్నారు. మెహెర్‌బాబా చక్రాలకుర్చీలో మండలిహాలులోకి ఉదయం సరిగ్గా 9 గంటలకు వచ్చారు. విజయవాడలో బాబా నామవ్యాప్తిలో ఈ భక్తత్రయం చేస్తున్న పనిని బాబా ప్రశంశించారు. అలా అంటూనే "సమయం దగ్గరపడింది. నేడు నన్ను కల్సిన మీ ముగ్గురూ ఎంతో ధన్యులు. మీరు అదృష్టవంతులని బాబా అన్నారు.

"The time is near. How lucky you are that I am meeting you three". అని సంజ్ఞలతో బాబా అన్నారు.

మాణిక్యాలరావు గారి ఆరోగ్యం గురించి, ఆయన కుటుంబ సభ్యుల గురించి ప్రత్యేకంగా బాబా అడిగి తెలుసుకున్నారు. మెహెర్‌బాబా సమక్షంలో ఈ బెజవాడ భక్తులు ముగ్గురూ సుమారు అరగంటసేపు పైగా జనవరి 1న గడిపారు.

ఇలాగే చాలామంది బాబా భక్తులు బాబాని దర్శించుకోవాలని అనుమతి కోరితే 1969 ఏప్రిల్ తరువాత పూనేకు తప్పక రమ్మనమని కబురు పంపారు.

I will not be in seclusion then అనీ బాబా అన్నారు.



వేడుకగా జరుపుకున్నారు. ఆ రోజున పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్-ఇ-స్టీవెన్స్- బర్త్‌డే జరిపారు. బాబా అందరికీ స్వీట్లు పంచారు. డాన్‌కు బాబా తన ఆలింగనం ఇచ్చారు.

జనవరి 24న బాబా ప్రేమికుడు ఆస్ట్రేలియన్ దేశీయుడు, కవి- పండితుడు ఫ్రాన్సిస్ బ్రాబ్‌జాన్ బర్త్‌డేని కూడా బాబా సమక్షంలో జరుపుకున్నారు. ఆ రోజున బాబా ఆయన్ని ప్రేమతో తన అక్కున తీసుకున్నారు.

ఆ రోజు రాత్రిపూట భావూజీతో బాబా సంజ్ఞలతో ఇలా అన్నారు.

"నేను చెప్పేది శ్రద్ధగా వినమని ఆదేశిస్తూ - నా జీవిత చరిత్రని పద్యరూపకంలో రాయమని ఆదేశించారు.

బాబా తీవ్ర అనారోగ్యంతో బాధలో వున్నారు. అంతటి బాధలో కూడా బాబా భావూజీని 800 పుటలలో తన జీవిత కథను, అందరికీ అర్థమయ్యేరీతిలో, సులువుగా వుండే భాషలో రాయమని, తన సహాయం భావూకు తప్పక ఉంటుందని అన్నారు.

నీవు ఏది రాసినా నాకు నచ్చుతుందని మెచ్చుకోలుగా ప్రోత్సహించారు.

నీవు బాగా రాయగలవని, బాబా భావూకి కితాబిచ్చారు.

**Listen carefully to what I say. I am giving you very important work. I want you to write my biography in verse.**

ఈ మాటలు బాబా చెప్పేటప్పుడు ఆరోగ్యం బాగాలేక తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆ బాధను చూడలేక యిప్పుడేమీ వద్దు బాబా - నీ ఆరోగ్యం కుదుటపడ్డాక అన్నీ వివరంగా చెబుదువులే అన్న భావూ మాటల్ని లెక్కచేయక, బాబా తన సంజ్ఞలు కొనసాగిస్తూ

**I tell you honestly. Remember it, I like your writing very much. And when I like it what more do you want** అని తిరిగి అన్నారు.

బాబా ఆదేశాల ప్రకారం భావూజీ ఆ దరిమలా హిందీలో అవతారుని జీవిత చరిత్రను 'మెహెర్ దర్శన్' పేరిట పద్యంలోనూ, వచనంలో - **'మెహెర్‌ప్రభు'** అని రాశారు.

అలాగే ఇంగ్లీషులో ఈ గ్రంథం Lord Meher పేరిట లభిస్తోంది. అవతారుని సమగ్ర జీవితచరిత్ర, ఎనిమిది సంపుటాలలో, ఐదువేల పేజీలలో అత్యంత సరళమైన





మధురమైన ఇంగ్లీషులో రాసిన ఈ గ్రంథం ప్రతిఒక్కరూ చదవాలి. ప్రతి బాబా ప్రేమికుని ఇంట్లో ఈ పుస్తకాలు ఉండటం ఎంతో అవసరం.

పద్యరూపంలో హిందీలోని మెహెర్‌దర్శన్, తెలుగులో **"మెహెర్‌దర్శన్"** పేరిటనే Dr. MBVIR శర్మ- 'ద్విపదలో' అనువదించారు. శ్రీ దశిక ప్రసాదరావు, మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు ఈ గ్రంథాన్ని ప్రచురించి- బాబా ప్రేమికులందరికీ అందజేశారు. ఈ ప్రతులు కొద్దిపాటి సంఖ్యలో ఇంకా లభ్యమవుతున్నాయి. ఈ ప్రతులకు (9959553218) సంప్రందిచగలరు.

"It was His wish that I write it and by doing so, I have fulfilled His last orders to me" అన్నారు

జనవరి 29 నాటికి బాబాకు Jolts - ఈడ్పులు వంటి వాటితో తీవ్ర బాధ అనుభవించారు. ఈ సమయంలో జనవరి 30న బాబా తన మండలి సభ్యుడు, అవతారునికి అత్యంత సన్నిహితుడైన ఏరుచ్‌ని పిలిపించి, మెహెరాబాద్‌లో వుంటున్న బాబా మండలి సభ్యులు పాద్రీ, ఛగన్- లను మెహెరాజాద్‌కు (బాబా నివాసముంటున్న ప్రాంతం) ఏడురోజులు ఇక్కడ వుండేలా వారిని రమ్మనమని కబురు పంపమన్నారు.

ఈ కబురు అందగానే పాద్రీ మెహెరాజాద్‌కు వచ్చాడు.

పాద్రీ మెహెరాజాద్‌కు వెళ్ళాక, మెహెరాబాద్‌లో వుంటున్న మహ్మద్‌మస్తు, స్థానిక బాబా ప్రేమికుడు- 'సిద్దూ'ని పిలిచి పాద్రీ గురించి వాకబు చేయగా, సిద్దూ జరిగిన విషయమంతా క్లుప్తంగా మస్తుతో చెప్పాడు.

**ముంబాయి నుంచి ప్రచురించే ఒక ప్రముఖ దినపత్రిక 1969 ఫిబ్రవరి 11న ఇలా ప్రచురించింది.**

**Torrential rains Flood mecca mosque for the first time in History**

చరిత్రలోనే తొలిసారిగా, పెద్ద ఎత్తున వచ్చిన వరదల కారణంగా - మక్కాలోని కాబా ప్రాంగణం రెండు మీటర్ల ఎత్తున వరద నీటితో మునిగింది. ఈ వరద నీటితో పాటు వచ్చిన మట్టితో - మసీదులోని పాలరాతినేల బురద మయమయింది. ఈ పేరుకు పోయిన బురద మట్టిని తొలిగించి శుభ్రం చేయడానికి , వేలాది మంది ముస్లిం పనివారు పదిరోజులు శ్రమించారు. చుట్టూతా కొండలతోగల మక్కాప్రాంతంలో సౌదీ సముద్ర తీరాన వచ్చిన పెనుతుఫాను వల్ల గతం వారం వరదలు వచ్చాయి. 1969 జనవరి 31, నుంచి 1969 ఫిబ్రవరి 7, మధ్యకాలంలోనే మక్కాలోని కాబా ప్రాంగణం శుభ్రం చేయడం జరిగింది. ఇది గమనార్హం.

ఈ మాటలు విన్న మస్తు, పాద్రీ రేపటికల్లా తిరిగి వస్తాడులే! అని అన్నాడు. **'దాదా'** (బాబా) కూడా రేపు ఇక్కడకు వస్తున్నాడు. గుస్తాద్‌జీలో (ఆయన 1958లో మరణించాడు) కలుస్తున్నాడని చాలా స్పష్టంగా మహ్మద్ మస్తు సిద్ధూతో అన్నాడు.

మహ్మద్ మస్తు మాటలు సాధారణంగా అందరికీ అర్థంకావు. అలాంటిది ఈ నాలుగు మాటలు మాత్రం మహ్మద్‌మస్తు చాలా సుస్పష్టంగా పలికాడని సిద్ధూ పేర్కొంటాడు

## Remember this I am not this body

ఎప్పటిలాగా భావూజీ రాత్రి కాపలాదారునిగా 1969 జనవరి 30న బాబా సమక్షంలో వున్నారు. అప్పుడు సమయం రాత్రి 9.15 నిముషాలు. బాబా చాలా ఆనందంగా కనిపించారు. ఆరోగ్యంగానూ అగుపించారు. బాబా భావూజీతో సంజ్ఞలు చేస్తూ ఇది గుర్తుంచుకోండి!! నేను ఈ శరీరాన్ని కాదు.

"Remember this -- I am not this body" – అని బాబా ప్రకటించారు.

అనంతరం – మండలి ప్రేమికుడు అలోబా తన డ్యూటీకై వచ్చాడు.

నీవు వెళ్ళి విశ్రాంతి తీసుకో అని బాబా భావూతో అన్నారు.

ఐతే, ఒక గంట తర్వాత తిరిగి బాబా – భావూజీని పిలిపించారు.

**ఈ సమయంలో భావూజీతో బాబా కేవలం రెండు మాటలు మాట్లాడారు.**

**याद रख** – గుర్తుంచుకో!! I am not this body

నేను ఈ శరీరాన్ని కాదు.

నేను భగవంతుడిని అని స్పష్టంగా ప్రకటించారు.

ఇలా మాతో బాబా చాలాసార్లు అన్నారు. కానీ ఈ దఫా బాబా याद रख – I am not this body అన్న మాటలు నా హృదయానికి తాకేలా, బాబా తన సంజ్ఞలతోకాక – తన గొంతుతో చాలా స్పష్టంగా అన్నారని, భావూజీ ఆనాటి రాత్రి మాటలు తన జ్ఞాపకాలుగా చెప్పారు.

**"Although Baba's voice was feeble," Bhau recalled, "the sound was audible and clear, and its intensity and impact very, very forceful. It conveyed so great an impression, that my mind itself neither registered nor questioned the fact that Baba was speaking"**

**"Yes- Baba is not the body" – I said**

**" Don't be anxious" Baba gestured. Don't worry about me. Go to sleep.**





బాబా గొంతు చాలా నీరసంగా వుంది. కానీ చాలా స్పష్టంగా నా చెవులకు బాబా మాటలు వినపడినాయి. నేను కూడా వినయంగా అవును బాబా– నీవు భగవంతుడివి. ఈ శరీరధారివి మాత్రం కాదన్నాను. ఆందోళన చెందవద్దు. నా గురించి ఆలోచించకండి. వెళ్ళి నిదురపో– అని తిరిగి బాబా సంజ్ఞలతో తనకు సూచించారని భావూ అన్నారు.

జనవరి 30న బాబా సుమారు నాలుగు గంటలు బాగానే విశ్రాంతి తీసుకున్నారు. ఈడ్పులయితే తరచు తీవ్రంగానే వచ్చాయి. మరో ఏడురోజుల తర్వాత నేను నూరుశాతం బాగవుతాను. ఇక ఆపై ఈ బాధలు నాకుండవు అని బాబా ఏరుచ్‌తో అన్నారు.

జనవరి 31 ఉదయం 7 గంటలకు బాబా పురుషమండలి అందరూ బ్రేక్‌పాస్ట్‌కు వెళ్ళమని చెప్పారు. స్త్రీ మండలి మెహెరా– మణి– తదితరులందరూ బాబా సమక్షంలో వున్నారు. బాబాని అమితంగా ప్రేమించే– స్త్రీ మండలిలోని మెహెరాకానీ, వైద్యులు కానీ– బాబాకు దగ్గరగా వుంటే ఆ క్షణంలో బాబాకు ఎలాంటి ఆరోగ్య సమస్య వుండేది కాదు. అదే ఆ రోజూ జరిగింది. స్త్రీ మండలి సభ్యులు బాబా గదిని శుభ్రంచేశారు.

అనంతరం 8 గంటల సమయంలో బాబా తన దగ్గరకి మండలి వారినందరినీ పిలిపించారు. బాబా వారందరితో ముచ్చటించారు.

Goher is not responsible for my health. Remember this that, I am God, అని సంజ్ఞలతో మండలి వారిని హెచ్చరించారు.

ఆ తర్వాత తిరిగి తీవ్రమైన ఈడ్పులు వచ్చాయి. డా॥ గోహెర్ ఇంజక్షన్‌లు యివ్వబోతుంటే, బాబా ఆమెను వారిస్తూ– నేను భగంతుడినన్న సంగతి మరచిపోవద్దన్నారు. పాద్రీ హోమియో పిల్స్ ఇచ్చాడు.

పూనేలో వుంటున్న ప్రముఖ వైద్యనిపుణులు డా॥ గిండే కోసం కబురు పంపారు.

కానీ ఆయన సమయానికి రాలేదు. డా॥ గిండే వచ్చాడా? అని బాబా తరచు అడిగారు. మధ్యాహ్నం 12 సమయంలో వచ్చిన తీవ్రమైన ఈడ్పులు బాబాను కుదిపివేశాయి.

దాంతో ఆయన శ్వాస స్తంభించింది.

ఆ తర్వాత 12.40 ని॥ అహ్మద్‌నగర్ నుంచి బాబా కార్యదర్శి– ఆదీ.కె.ఇరానీ, డా॥ గిండే వచ్చారు.

అనేక దఫాలు చర్చలు జరిపాక, మండలి సభ్యులందరూ మెహెరుడ్ని మెహెరాబాద్‌కు – ఆయన ముందుగా నిర్మించుకున్న సమాధి ప్రాంగణానికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. ఈ మేరకు బాబా ప్రేమికులందరికీ టెలిగ్రాంలు పంపారు. పలు దినపత్రికలు ఈ

వార్తను విస్తృతంగా ప్రచురించాయి. ఆకాశవాణి, బిబిసి ప్రసార మాధ్యమాలు కూడా తమ వార్తలలో బాబా భౌతిక దేహత్యాగం గురించి ప్రసారం చేశాయి.

సాధారణంగా మానవ మృతదేహాన్ని, శ్వాస ఆగిన తర్వాత కనీసం 20 గంటల్లో సమాధి లేదా ఖననం చేయాలి. ఈ విషయమే ప్రముఖ వైద్యులు డా॥ గిండే ప్రస్తావిస్తూ, ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు బాబాను సమాధిలో వుంచాలని తొందరచేశారు.

ఐతే, బాబా ఆఖరి దర్శనంకోసం దేశం నలుమూలల నుండి ఎందరో ప్రేమికులు వస్తున్నామని, అప్పటిదాకా వేచివుండాలని విజ్ఞప్తులు చేస్తూ- అనేక టెలిగ్రాంలు ట్రస్టువారికి అందాయి. అలాగే ఎందరో విదేశీయులు సయితం తాము బయల్దేరామని, తాము వచ్చేదాకా సమాధి కార్యక్రమాన్ని వాయిదా వేయ్యాల్సిందిగా అభ్యర్థనలు కోకొల్లలుగా వచ్చాయి.

మెహెరాబాద్‌లో డా॥ గిండే మాత్రం ఈ వాయిదా విషయంలో సముఖంగా లేరు.

ఎందరో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఆనాడు అవతారుని దివ్యదర్శనం పొందారు.

ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసేవారు- సెలవలు వుండీ లేక- తగిన అనుమతి తీసుకోకుండా- కట్టుబట్టలతో హుటాహుటిని మెహెరాబాద్ చేరిన వారెందరో!!

జనవరి నెలలో మెహెరాబాద్‌లో విపరీతమైన చలి. ఉన్ని దుస్తులు వాడకం తక్కువగావుండే తెలుగు ప్రాంతీయుల బాధ వర్ణణాతీతం.

విశాఖ నివాసి శ్రీ త్రినాథ్ రథోగారి విషయానికి వస్తే- ఆయన తరచు చెప్తుంటారు, బాబా కబురు తెలియగానే తాము చిన్నకారు నొకదాన్ని మాట్లాడుకుని మెహెరాబాద్‌కు ప్రయాణమయ్యారన్నారు.

ఐదుగురు ప్రయాణించగల కారది. బాబా ప్రేమికులు మరొకరు తానుకూడా వస్తానన్నారు. ఎవరో ఒకర్ని తగ్గించాలి కదా! దాంతో శ్రీ రథో ఆయన భార్యను నిలిపివేసి, బాబా ప్రేమికునికి స్థానం కల్పించామన్నారు. ఇదొక రకమైన బాబా ప్రేమలో త్యాగం అన్నా అతిశయోక్తి కాదు. మెహెరాబాద్ చేరారు. బాబా దర్శనం చేసుకున్నాక ఒంటిపైన దుస్తులు మార్చాలని ప్రయత్నించి సూట్‌కేస్ తెరిస్తే - శ్రీమతి రథోగారి చీరలున్నాయి. ఆఖరి నిముషపు ప్రయాణపు తొందరలో తెలియక పెట్టెలు మారాయి. ఆవిడ చీరలతోనే చలికి తట్టుకున్నానని, ఇదొక అవతారుని దివ్యలీలగా భావించానని- శ్రీ త్రినాధ రథో- చెప్పడం- మాకింకా గుర్తుంది.

చిన్న విషయాల్లో కూడా అవతారుని దివ్యలీలను బాబా ప్రేమికులు గమనించాలి.

తన ప్రేమికులందర్నీ అవతారుడు కంటికి రెప్పలా కాపాడతానన్నారు. ఈ విషయం





ఆయన భక్తులకు - ప్రేమికులకు గల అనుభవాలు ఎన్నో.

ఇలా ఆనాడు హుటాహుటిన మెహెరాబాద్‌కు బయల్దేరిన వారి సంఖ్య అసంఖ్యాకం అనొచ్చు.

ఐతే డా॥ గిండే, ఫ్రాన్సిస్ బ్రాబజాన్‌లు త్వరగా బాబా సమాధి కార్యక్రమం ముగించాలని గట్టిగా పట్టుపడుతున్నారు. అంతే పట్టుదలతో మరికొందరు బాబా మండలిసభ్యులు - దూర ప్రాంతాలనుంచి విచ్చేసే బాబా ప్రేమికులకోసం కొంతసేపు నిరీక్షించాలని పట్టపట్టారు. ఏదైతేనేమి వీరి విజ్ఞప్తి చివరాఖరకు అంగీకరించడమైంది

బాబా ముందుగా ప్రకటించినట్లు I will give darshan lying down అన్న మాటలకు అర్థం - మండలి వారికి, బాబా ప్రేమికులకు ఆనాడు అర్థమయింది. ఫిబ్రవరి ఒకటో తేదీన బాబా సమాధి కార్యక్రమం నిర్వహించాలనుకున్నా ఏరోజు కారోజు వాయిదా వేస్తూ- అవతారుడి భక్తుల కోసం, ఆయన ఆఖరి భౌతిక దివ్య దర్శనం కోసం ఏడురోజుల పాటు ఉంచారు. వైద్యులు ఆందోళన చెందినట్లు అవతారుని దేహంలో ఏడురోజులలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా దేహం చుట్టూతా ఇసుగద్దలుంచారు. ఆ ఇసుగద్దలపై వరిపొట్టు చల్లారు. మెహెర్‌బాబా పడుకుని దివ్య దర్శనం ఇస్తున్నట్లుగానే ఆనాటి దృశ్యం చూసిన వారు చెప్తారు.

మెహెరుడి వదనం ఎంతో ప్రశాంతంగా వుంది. ఆయన ముఖ వర్చస్సు పచ్చని పసిడిగా కాంతులీనుతూ వుంది.

అవతారుని ఆఖరి దర్శనం పొందిన కొందరి అదృష్టవంతుల్లో ఈ రచయిత కూడా వున్నాడు. అప్పటికి నా వయస్సు పది సంవత్సరాలు. ఆరవ తరగతి చదువుతున్నట్లు గుర్తు. బాబాని సమాధిలో వుంచిన తర్వాత మూడవ నుంచి మొదలు ఏడవ రోజు వరకూ- మెహెరాబాద్‌లో బాబా సమాధి దగ్గర మా తల్లిగారైన మల్లాది సుశీలాకృష్ణతో కల్సిఉండే అవకాశం ఆనాడు అవతారుడు కల్గించాడు. అవతారుని ఆ దివ్య మంగళ స్వరూపంలో ఏడవ రోజున కూడా ఎలాంటి మార్పు రాలేదు.

బాబావారి కడపటి భౌతిక దర్శనార్థం దేశం నలుమూలలనుంచి వచ్చే వారి సంఖ్య వేలల్లో ఉంది.

ఈ మాదిరిగా మెహెరాబాద్‌కు బాబా రాకతో - ఒక్కసారి అక్కడి గ్రామీణ వాతావరణంలో ఎంతో మార్పు వచ్చింది. రోడ్డు ప్రక్కన పలు టీ స్టాళ్ళు వెలిసాయి. ఆ ఏడు రోజులు - మెహెరాబాద్‌లో రైళ్ళు ఆగాయి. అనేక ప్రాంతాల నుంచి వచ్చే బాబా ప్రేమికులను అక్కడ దించి, వారికి అభివాదం చేసేలాగ గట్టి కూత పెట్టుకుంటూ రైళ్ళు ముందుకు సాగాయి. అప్పట్లో మెహెరాబాద్‌లో కరెంటు లేదు. రాత్రిపూట పూర్ణచంద్రుని కాంతులతో ప్రశాంతంగా ఆ పరిసరాలున్నాయి. విజయవాడ ప్రేమికులు



శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావులు రెండు/మూడవ రోజున మెహెరాబాద్‌లో అడుగిడుతూనే అహ్మద్‌నగర్ నుండి పవర్ జనరేటర్ తెప్పించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

అనంతరం ప్రేమికుల సౌకర్యార్థం షామియానాల ఏర్పాటు జరిగింది. వాటిల్లోనే ప్రేమికులు భజనలు- కీర్తనలు హృదయాంతరాలలోని ఆర్తనాదాల్ని ఆలాపనగా రాత్రీ-పగలు జరిగాయి. మొట్టమొదటిగా వచ్చిన విదేశీ ప్రేమికుడు డాన్-ఇ-స్టీవెన్స్. ఆ తర్వాత హరికెన్మోర్, ఆదీ జూనియర్, రిక్ బాప్ మాన్, ఇలా పలువురు ఫిబ్రవరి 4 కల్లా మెహెరాబాద్ బాబా సమాధి ప్రాంగణానికి చేరారు.

ఎంతో వేదనతో, ఆవేదనతో మెహెరాబాద్ చేరినవారు కళ్ళనిండా నీళ్ళునింపుకుని అవతారుడ్ని దర్శించుకున్నారు. అవతారుని దర్శనం చేసుకున్నాక కొందరు తెలియని ఆనందం అనుభవించారు. మరి కొందరి రోదన అనంతంగానే వుంది. ఆ ఏడ్రోజులూ వారి బాధ వర్ణణాతీతం. మనస్తాపంతో స్పృహకోల్పోయిన వారూ ఉన్నారు.

ఆ ఏడురోజులలో బాబా దేహంలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా చాలా ప్రశాంతంగా నిదురపోతున్నట్లే అగుపించారు. హరికెన్‌మోర్ బాబా ప్రార్థనలు 7 గం॥లకు ప్రతిరోజు ఉదయం పఠించారు. అలాగే, కేశవనారాయణ్ నిగం- మెహెర్ చాలీసా చదివాడు. బాబా ట్రస్టు విచ్చేసే ప్రేమికులకు కనీస సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని, అందుకు తామెంతో చింతిస్తున్నామన్నారు. అందుకు తమదే పూర్తి బాధ్యతగా పేర్కొంటూ, బాబాని దర్శించుకున్న వారందరూ దయచేసి వారి వారి స్వగ్రామాలకు తిరిగి వెళ్ళమని విజ్ఞప్తులు చేసారు.

ఐతే, ఎవరు వెళ్తారు. బాబా సమాధి కార్యక్రమం పూర్తయ్యే వరకూ ఎవరూ అక్కడ్నుంచి కదలడానికి సుతారామం సుముఖత చూపలేదు.

మెహెరుని దేహం decomposition అయ్యే పరిస్థితిలో సమాధి కార్యక్రమం చేపట్టాలని, డా॥గోహెర్ పరీక్ష చేస్తున్నారని, ఈ మేరకు ప్రతిరోజూ ట్రస్టు వారు మైకులో ప్రకటనలు చేసేవారు. ముందుగా బాబాని ఏడురోజులు అలా సమాధిలో ఉంచుతారని ఎవరూ ఊహించలేదు. ఐతే, తమాషాగా అవతారుని భౌతిక దేహంలో ఎలాంటి మార్పులు లేకపోవడంతో, దూర ప్రాంతాలనుంచి అనేక వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రేమికులకోసం, వారికి వీలుగా- బాబా సమాధిని ఏరోజుకారోజు వాయిదా వేస్తూ వచ్చారు.





"ఈ భౌతిక బాధలకు రాబోయే 7 రోజులలో తాను పూర్తిగా దూరమవుతానని బాబా పలుమార్లు హెచ్చరించారు". ఈ మాటలనే మండలి సభ్యులు బాబా సందేశంగా తీసుకుని 1969 ఫిబ్రవరి 7 శుక్రవారం మ॥ 12.15 ని॥ సమాధి చేయాలని కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. మరోవిశేషం, జొరాస్టరు క్యాలెండర్ ప్రకారం అవతారుని జన్మదినం ఫిబ్రవరి 7 అయింది.

ఫిబ్రవరి 7 ఉ॥ 4.30 కల్లా అందరూ బాబా సమాధిని చేరారు. సరిగ్గా ఐదు గంటలకు మండలి వారితోసహా కొన్ని వేలమంది ఆ ప్రాంగణంలో వున్నారు.

**"సచ్చితానంద పరమానంద- మెహెర్‌బాబా విద్యానంద"** నామ సంకీర్తన, నిరంతరంగా జరిగింది. ఆ రోజున తెల్లారేసరికే వేలాది భక్తులు సమాధి వద్ద క్యూలు కట్టారు.

కొందరికి రెండు నిముషాలపాటు సమాధిలో కూర్చునే అవకాశంకూడా ట్రస్టు కల్పించింది. ఫిబ్రవరి 7 మధ్యాహ్నం 12.15 ని॥ బాబా సమాధి అవుతున్నారని స్థానిక దిన పత్రికలు ముందుగానే విస్తృత ప్రచారం యిచ్చాయి. దాంతో దగ్గర్లోని ప్రజలు సయితం తండోపతండాలుగా బాబా సమాధి ప్రాంగణానికి విచ్చేసారు.

మహ్మద్ మస్తుని కూడా బాబా దర్శనార్థం పాద్రి - సిద్దూలు స్వయంగా తీసుకొచ్చి- అవతారుని దర్శనం యిప్పించి, తిరిగి ఆయన ఉండే గదికి తీసుకెళ్ళారు. సరిగ్గా మ॥ 12 గం హరికెన్‌మోర్ పర్వద్విగార్, పశ్చాత్తాప ప్రార్థనలను తన సహజ ధోరణిలో ఉద్వేగంగా- బిగ్గరగా చదివారు.

మ॥ 12.15 ని॥ బాబా సమాధి కార్యక్రమం ప్రారంభించారు. అందరికీ అవతారుని సమాధిపై **'మృత్తిక'** చల్లే అవకాశం కల్పించారు. అనంతరం అవతారుని భౌతిక దర్శనభాగ్యం సా॥ 5 గంటలకు పూర్తిగా దూరమయింది. ఏడు రంగుల అవతారుని పతాకంతో బాబా సమాధి చేసిన ప్రాంతాన్ని కప్పారు. అనంతరం, బాబా స్త్రీ మండలి పుష్పగుచ్ఛాలు వుంచారు.

ఆ పిదప బరువైన హృదయాలతో బాబా ప్రేమికులు మెహెరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళారు. నాటినుండీ ప్రతి ఏటా జనవరి 31న అవతారుని అమరతిథి బాబా ప్రేమికులు ఘనంగా జరుపుకుంటున్నారు. పవిత్ర అమరతిథిలో పాల్గొనేందుకు వేలాది బాబా ప్రేమికులు మెహెరాబాద్‌కు తరలి వెళ్తున్నారు.

అలా మెహెరాబాద్‌కు వెళ్ళిన వారందరికీ ఒక ముఖ్యమైన సూచన- మెహెరాబాద్‌లో బాబా సమాధిని దర్శించుకుని మెహెర్‌బాబాని మనస్సునిండా నింపుకుని నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళవల్సింది. ఇది అవతార్ మెహెర్‌బాబా తన ప్రేమికులకిచ్చిన ఆదేశం!!





# నివాళి

మా తల్లిగారు శ్రీమతి సుశీలాకృష్ణ (1999 జనవరి 4) - అలాగే ఆమెకు తమ్ముడు, మా మేనమామ మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు, శ్రీ దశిక ప్రసాదరావు (2004 జనవరి 23) బాబాలో లీనమయ్యారు. వారిని 2009 జనవరి సంచిక దార్వా స్మరించుకుంటున్నాం.

నిరంతరం బాబా నామస్మరణతో గడుపుతూ - బాబా భజనలు- కీర్తనలు ఆలాపిస్తూ గడిపిన మా తల్లి సుశీలాకృష్ణ స్వీయరచనలో వెలువడిన చక్కని పాటను వారిని స్మరించుకుంటూ ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించగలరు. **- ఎడిటర్**

## మెహెరాబాద్‌లో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు

మెహెర్‌బాబా ప్రేమికులు చాలామంది డిశంబరు 25 నుండి జనవరి ఒకటి దాకా మెహెరాబాద్‌లో వుండి- అవతారుని సమాధి దగ్గర డిశంబరు 25 క్రిస్మస్ పండుగ వేడుకలను, అలాగే జనవరి ఒకటిన నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు సమాచార భోగట్టా.

డిశంబర్ 31 అర్థరాత్రి 12 గంటల దాకా అవతారుని సమక్షంలో భజనలు- ప్రార్థనలు జరిపి నూతన సంవత్సరానికి స్వాగతం పలికామని, ఆనాడు అవతారుని సమక్షంలో వున్న శ్రీ ఎ.రాజగోపాల్ (బెంగళూరు) మెహెర్‌బాబా ప్రతినిధికి టెలిఫోన్లో తెలిపారు. ఈ వారం రోజుల్లో పలు ప్రాంతాలనుంచి వచ్చిన సుమారు 300 మంది బాబా ప్రేమికులు నిత్యం బాబా సమాధిని సందర్శించారని రాజగోపాల్ అన్నారు. కరీంనగర్ నుంచి ఒక ప్రత్యేక బస్సులో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడానికై తాము మెహెరాబాద్ వెళ్ళినట్లు ప్రముఖ న్యాయవాది, స్థానిక సెంటర్ కార్యదర్శి శ్రీ కిషన్ రావు తెలిపారు.





**భూలే బిసరే గీత్**

# నీ పాదరేణులకు నీవే దిక్కు

**రచన - మల్లాది సుశీలాకృష్ణ**



***"బావా మరదళ్ళు" చిత్రంలో "ముక్కోటి దేవతలు ఎక్కడున్నాడు" అనుపాట వరుస.***

ముక్కోటి దేవతలు- మెహెరుడై యున్నాడు
అవతార పురుషుడుగ- మన మధ్య నున్నాడు
ఎక్కడున్నాగాని - దిక్కువాడే కదా ఆ ఆ... ॥ము॥

పూనా నగరమున- షెరియార్జితనయా
శరణంటినయా- ఆనంద దాయకా
తండ్రివై తనయులకు- శాంతిని చేకూర్చు
దయచేయుమా - క్షణమైన ఎడబాయకా ఆ ఆ ... ॥ము॥

చట్టిబాబను నీవు-లాలించి బ్రోచిన
పరబ్రహ్మ పరమాత్మ కన్న - వేరు దైవములేదు
అంతు తెలియగరాని - ఆవేదనలు కలిగె
చింతలను తొలగించె- భక్త ప్రియా ఆ ఆ... ॥ము॥

ఎల్లలోకాలకూ - అండవై నీ వుండ
తనయులమైన మాకు - ప్రేమ కేమి కొరత
బరువాయె బ్రతుకు - చెరువాయె కన్నీరు
కరుణించి కాపాడుమా - కన్న తండ్రివై ॥ము॥

ఆలీ వలె వగచు - చిన్ని పాపలను గాచి
బాధలను తీర్చేటి - భక్తజన రక్షకా
నిన్ను నమ్మిన కోర్కెలు - నెరవేరునయ్యా
నీ పాదరేణులకు - నీవే దిక్కు ॥ము॥

మెహెర్‌బాబా జనవరి 2009



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

ఆధ్యాత్మిక సంగతుల్ని బాబా తరుచు చెప్తున్నారు. ఒక రోజున భగవంతుడిని సముద్రంతో పోల్చారు. దైవీ ప్రేమకి ప్రాప్తులు కావడానికి సద్గురువు ఎలా తోడవుతాడో వివరించారు. మరో రోజున మహత్యాల గురించి చెప్పారు. యోగులు చేసే మహత్యాలకి, అవతార పురుషుడు, సద్గురువూ చేసే మహత్యాలకీ గల తేడాని సోదాహరణంగా తెలియజేశారు.

అవతారుడు కానీ, సద్గురువులు కానీ లోక కళ్యాణం కోసమే ఏ పనైనా చేస్తారు. వాళ్ళకి స్వార్థం లేదు. ప్రజాహితమే వాళ్ళ ధ్యేయం. మాయవల నుంచి మనుష్యులని తప్పిస్తారు. కానీ యోగులు, సిద్ధ పురుషులు అలాకాదు. మహత్యాలు వాళ్ళ స్వార్థానికి పరాకాష్ఠ అనవచ్చు. వారి మహత్యాలవల్ల మాయ ప్రభావం ఎక్కువ అవుతుంది అని హెచ్చరించారు.

మొదట్లో సముద్రుడికి కూడా తన గొప్పతనం తెలీదు. తన ప్రత్యేకత తెలుసుకోవాలన్న తపన పుట్టింది వొకరోజున, అంటూ భగవత్ సాక్షాత్కార సాధన ప్రక్రియకు కొత్త భాష్యం చెప్పారు.

సముద్రంపై వీచే గాలికి గాలి బుడగలు ఏర్పడతాయి. ఒకటా,రెండా, ఎన్నో బుడగలు పుడతాయి. ఇవన్నీ కలిస్తే నురగలు కక్కే కెరటం ఏర్పడతుంది. సముద్రంలో నావ నడపగల దిట్ట సద్గురువు ఒక్కడే. కెరటాలు ఎంత ఎత్తుకు ఎగెసిపడినా ఆయనకి లెక్కలేదు. నావని అవలీలగా నడుపుతాడు.

సముద్రుడికి తన గొప్పతనం తెలుసుకోవాలన్న తపనని గాలితో పోల్చవచ్చు. అలానే బుడగలు అణువులు అయితే, బుడగల్లోని నీరు ఆత్మ అనవచ్చు. బుడగలు కలవగా ఏర్పడే కెరటమే మనిషి. కెరటాలపై తేలుతూ వెళ్ళే నావ - మానవ జన్మ అంటే పుట్టక, చావు, మళ్ళీ పుట్టుక ఇలా సాగే జీవన ప్రక్రియని ఈ నావతో పోల్చవచ్చు. సముద్రపు గాలి సంస్కారాలని భాష్యం చెప్పవచ్చు. ఇంతకూ మనిషికి పడవని ఎవరు సమకూరుస్తారు! ఆ అవసరాన్ని సముద్రపు గాలి తీరుస్తుంది. వో చిన్న పడవని సమకూరుస్తుంది. అయితే చిక్కల్లా పడవలో కూర్చొన్న మనిషి ఆ పడవని నడపలేడు. ఎందుకో తెలుసా? ఆ మనిషి చేతులు కట్టేసి వుంటాయి కాబట్టి. మరి పడవనడిచేది ఎలాగ? ఎవరు నడుపుతారు. మనిషి ఉచ్ఛ్వాస నిశ్వాసాలవల్ల పడవని ముందుకు తోస్తాయి. ఊపిరి తీసుకోవటంలో సంస్కారాలు ఏర్పడుతున్నాయి. మంచి సంస్కారాలయితే పడవ సరంగుని చేరుతుంది. ఎవరీ సరంగు? సద్గురువే సరంగు. సముద్రంలో బుడుంగున మునిగి తేల గల వ్యక్తి సద్గురువు. అలలు ఎంత తీవ్రంగా వస్తున్నా, అవలీలగా ఈదగలిగినది సద్గురువు వొక్కడే.

మంచి సంస్కారాలు నావని సద్గురువు కేసి తీసుకువెడతాయి. తన వైపుకివస్తున్న పడవలని సద్గురువు కదలకుండా పట్టుకొని, పడవలోని వాళ్ళ కట్లు వూడదీస్తాడు. వాళ్ళని సముద్రంలో ముంచేస్తాడు. అలా జరిగిన మరుక్షణం తెలిసి వస్తుంది. ఏమని? ఓహొ! నేనే సముద్రమన్నమాట అని. మరి అప్పుడు మనిషి ఏంచేస్తాడు. సముద్రంలోనే వుండిపోడు. పైకి తేలి, పడవలో కూర్చొని, ఎటు పోవాలనిపిస్తే అటుకేసి పడవని నడుపుతాడు, అని బాబావారు ఆధ్యాత్మిక మార్గంలో మనిషి ప్రయాణాన్ని వివరించారు. సద్గురువు చేయూతవల్ల దైవీ ప్రేమసాగరంలో మనిషి మునిగి తేలుతాడు. బ్రహ్మైక్యం పొందగలుగుతాడు అని పేర్కొన్నారు.

మహత్యాల గురించి మాట్లాడుతూ, సద్గురువులు, యోగులు చేసే మహిమలు ఒకటి కాదన్నారు.

అవతారపురుషుడు, సద్గురువులు, బ్రహ్మైక్యం పొందిన మహనీయులు లోకకళ్యాణం కోసమే మహత్యాలుచేస్తారు. ఇవి దైవీమహత్యాలు. వీటిని ఎప్పుడు చేస్తారు? ఆధ్యాత్మిక మార్గంలో ప్రపంచాన్ని ముందుకు త్రోయాలనుకొన్నప్పుడు చేస్తారు. మరి యోగుల విషయంలో ఇలా కాదు. అసలు వాళ్ళ శక్తులు- అతీంద్రియ శక్తులు. వాళ్ళు చేసే మహత్యాల్లో స్వార్థం దోబూచుకలాడుతూ కనిపిస్తుంది. అందమైన స్త్రీ కనిపించిందనుకోండి మన యోగికి ఆమెపై మనసయిందనుకోండి, వెంటనే ఆయన వో

బంగారు నగని గాలిలో నుంచి సృష్టించి ఆమె కిస్తాడు. ఎందుకని, ఆ స్త్రీని తనవైపుకి ఆకర్షించేందుకనే కదా! అందుకనే యోగులు, సదగ్గురువులు వొకే కోవకు చెందినవి కావు. వో పిల్లకాయ రామచిలుక మెడని గట్టిగా పట్టుకొని కనిపించాడనుకోండి. చిలుకప్రాణం కాపాడాలంటే ఏంచేస్తారు. పిల్లాడి చేతుల్లోంచి చిలుకని లాక్కోవచ్చు. కానీ పిల్లవాడు భయపడి చిలుక మెడని మరింత గట్టిగా నొక్కేయవచ్చుకదా. మరి ఏంచేయాలి. పిల్లాడిని కాస్త లాలించాలి. చిలకని వదిలేస్తే వో అణా ఇస్తామనాలి. అణాకాసుని తాయిలంలాగా చూపించాలి. అప్పుడు వాడు ఏం చేస్తాడు. చిలుక సంగతి మరచిపోయి చేయిచాపుతాడు. చిలుక రివ్వున ఎగిరిపోతుంది. ఇప్పటివరకూ చిలుక బాధ చూస్తున్నవారు, 'హమ్మయ్య', అని వూపిరి తీసుకొంటారు. అవునా. ఇంతకూ ఈ కథలో అణా కాసుచూపిచడం వో మహత్యం కదూ! అలాగే పిల్లాడి బారి నుంచి చిలకని కాపాడటం కూడా! చిలక ప్రాణం కాపాడటాన్నే మరో రకంగా చెప్పాలంటే, అజ్ఞానం నుంచి మనిషిని బయటపడేయటమనవచ్చు. మాయ వుక్కు పిడికిలి నుంచి రక్షించడమని చెప్పవచ్చు. ఇదీ అవతార పురుషుడు చేసేపని. సద్గురువులు కూడా ఇలానే చేస్తారు.

కళ్ళ జోడు సంగతి తెలుసుకదా. తెల్ల అద్దాల వాళ్ళకి అన్నీ తెల్లగానే కన్పిస్తాయి. సహజం మరి. అయినా సృష్టిలో దేనికీ రంగులు లేవు. అది వేరే విషయమనుకోండి. యోగిఎవరైనా, తన శక్తులతో రంగుటద్దాల జోడు ఇస్తే ఏమవుతుంది. ఎర్రకళ్ళ జోడయితే అన్నీ ఎర్రగాకన్పిస్తాయి. ఆకుపచ్చ అద్దాలు అయితే అన్నీ ఆకుపచ్చగా కనిపిస్తాయి. సద్గురువు ఏం చేస్తారో తెలుసా? కళ్ళజోడు అవసరంలేకుండా చేస్తాడు. సృష్టిలో తెలుపు, నలుపు అంటూ రంగులులేవు కాబట్టి, కాస్సేపు తెల్ల అద్దాలు, మరికాసేపు రంగుటద్దాలు పెట్టుకొని సమయం వృధా చేసుకోవద్దంటాడు. కళ్ళ జోడు అవసరం లేకుండా చేస్తాడు. సృష్టిలోని వస్తువుల్ని అది ఎలావుంటే అలాగ చూసే శక్తిని ప్రసాదిస్తాడు. యోగి దయవల్ల మాయ పొరలు పెరిగితే, సద్గురువు కృపవల్ల మాయ తెరతొలగుతుంది", అని బాబా వివరించారు. ఆ వేళ ఆగస్టు 30వ తేదీ. అసలు ఈ నెల ఆగస్టు అంతా బాబా చాలా ఆధ్యాత్మిక విషయాలు చెప్పారు. తరుచు అహమ్మద్ నగర్ వెళ్ళారు. అక్కడి ప్రేమికుల ఇళ్ళు పావనం చేశారు.

ఈ నెల తరుచు బాబా మండలివారితో క్రికెట్టు, అత్యా-పత్యా ఆడారు. మెహెరాబాద్‌లో టెన్నీసుకోర్టు ఏర్పాటు చేయమన్నారో రోజున. టెన్నీసుకోర్టు ఆగస్టు 28కి రెడీ అయింది. ఆ వేళ బాబా టెన్నీసు ఆడారు.

మూడు రోజులుపోయాక అంటే 31వ తేదీన పూనా నుంచి సైలర్ భార్య నాజా వచ్చింది. కొడుకు దిన్షా వెంటవచ్చాడు. మా పిల్లాడిని 'మెహెరాశ్రమం'లో చేర్చుకోరా బాబా అని అడిగింది. బాబా కాదంటారా? దిన్షా బాబాకి ముద్దు బిడ్డ. పుట్టిన వెంటనే





బాబా ఆ పిల్లవాడిని లాలించారు. 'వీడు నా శిష్యుడు' అన్నారు.

మెహెరాశ్రమంలోనూ, హజరత్ బాబాజాన్ హైస్కూల్లోనూ ఇప్పుడు 170కి పైగా చేరారు. ఆగస్టు నుంచి అక్టోబరు వరకూ, అంటే మొత్తం మూడు నెలల పాటు ఆశ్రమ నిర్వహణకు, హైస్కూలు పని తీరునీ బాబా వారు స్వయంగా పర్యవేక్షించారు. పిల్లలతో ఆటలు ఆడారు. వాళ్ళకి పరిష్యన్ భాష నేర్పారు. అక్షర ఫలకంపై కొత్త ఓ నా మా లు చూపించి నేర్పించారు. ఇంత బిజీగా వుండి కూడా మెహెరాబాద్‌కి వస్తున్న భక్తులకి దర్శనం ఇచ్చేవారు. భజన, కార్యక్రమంలో పాల్గొనేవారు. సాయంకాలం పూట రుమ్జూ బాబాకి సెక్స్టాన్ బ్లేక్ డిటెక్టివ్ కథలు చదివి వినిపించేవారు

(తెలుగు డిటెక్టివ్ కథల్లో యుగంధర్ వంటి వాడు బ్లేక్. ఈ పాత్రని 1893లో బ్రిటీషు రచయిత, హార్రీ బ్లేక్ పాత్రని తొలిసారి దర్శనమిచ్చింది. దరిమిలా, బ్లేక్ డిటెక్టివ్ కథలని చాలా మంది రాశారు. 170 కి పైగా రచయితలు బ్లేక్ డిటెక్లివ్‌కి ప్రాణం పోశారు. పాఠకులకు వినోదం కల్పించారు.- అనువాదకుడు).

అడపాదడపా బాబా ఘనీతో చదరంగం ఆడుతున్నారు. ధాకే, షాహనేమామలతో బాబా జట్టుకడితే, రుమ్జూ, ఛాన్జీలు ఘనీ టీంలో చేరారు. ఇలా రెండు టీమ్‌లు ఎత్తుకి పై ఎత్తు వేస్తూ, పావులని కదుపుతుంటే, మండలివారు ఎంతో ఆసక్తిగా చూసేవారు. బాబాకి పాటలు ఇష్టం కదా అందుకని, అర్దేషర్, బుర్జోర్ జెంషెడ్ ఖాన్ (వీళ్ళిద్దరూ చిన్న పిల్లలు) బాబా ముందు నిలబడి పాటలు పాడేవారు. రోజూ కాదు కానీ తరుచు పాడి బాబాని ఆనందింప చేసేవారు. ఇలా ఆట పాటల పేరు చెప్పి అనండి, కథలపుస్తకాల పఠనమనండి ఏదో ఒక పేరు చెప్పి, మండలి వారు రోజూ సాయంకాలం బాబా సమక్షంలోనే వుంటున్నారు. ఇదీ అప్పటి విశేషం.

రాత్రిళ్ళు బాబా మెహెరాశ్రమం తనిఖీ చేసేవారు. రాత్రిళ్ళు తనిఖీ ఏమిటని అంటారా? పిల్లలు రగ్గు కప్పుకొని పడుకొన్నారా? లేదా? చూడటానికి ఈ తనిఖీ. నిద్దర్లలో పిల్లలు దుప్పటి తన్నేయడం మామూలే కదా. అలా ఎవరైనా రగ్గులేకుండా కనిపిస్తే, బాబా వారు వాళ్ళకి స్వయంగా రగ్గు కప్పేవారు. ఆగస్టు, సెప్టెంబర్లలో కూడా మెహెరాబాద్‌లో రాత్రిళ్ళు బాగా చలివేస్తుంది. మెహెరాశ్రమంలో పిల్లల పడకగదికి ఇద్దర్ని కాపలా పెట్టారు. పురుగూ పుట్రా లోపలికి రాకుండా జాగ్రత్త పాటించమన్నారు. అప్పట్లో మెహెరాబాద్‌లో పాములు ఎక్కువగా తిరిగేవి. ఇప్పటికీ రాత్రిళ్ళు పాములు కన్పిస్తాయి. డి హాస్టలు ప్రాంతాల్లో అయితే పగలు కూడా పాములు కనిపించిన సందర్భాలు ఇప్పుడూ వున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే 1927 దశకంలో పరిస్థితిని పాఠకులు వూహించుకోగలరు. అందుకనే మెహెరాశ్రమం దగ్గర ఇద్దర్ని కాపలాకి నియమించింది. ఒకవేళ ఎవరైనా నిద్రలో లేచి కాలుముడుచుకొంటామంటే, వొంటరిగా

వెళ్ళనీకండని బాబా హెచ్చరించారు. మెహెరాశ్రమ పిల్లలకి క్రమ శిక్షణ మొదటి రోజు నుంచీ నేర్పారు.

**– ఐదింటికే** వారు నిద్ర లేవాలి. పళ్ళు కడుక్కుని ప్రార్థన చేయాలి. "హరి, పరమాత్మ, అల్లా, అహూర్మజ్దా, భగవాన్, యజదాన్, హూ", అంటూ భగవంతుడిని స్తుతించాలి. భోజనం చేసే ముందు కూడా ఇలానే ప్రార్థన చేయాలి. ఈ ప్రార్థన బాబావారి చెప్పిన సంగతి మీకు తెలుసుకదా.

**– ఆరున్నర–** అల్పాహారం , చపాతీలు, పాలు లేదా టీ

**– ఏడుంబావు–** ప్రక్క శుభ్రం చేయాలి, పుస్తకాలు సర్దుకొని స్కూలుకి బయలు దేరాలి.

**– పన్నెండు–** పప్పు, అన్నం రెడీ, ఎవరి ప్లేటు, చెమ్చా, గ్లాసు వాళ్ళదే, (వంట తయారీలో పిల్లలు తలో చేయి వేసేవారు. అడపా దడపా భజనానంతరం కాసేపు చదువు ఆ తర్వాత ఆటవిడుపు. హాకీ, క్రికెట్, పింగ్‌పాంగ్, అత్యాపత్యా, గూటీ–బెల్లా ఆడుకోవచ్చు. సెప్టెంబరు 3 నుంచీ టెన్నీస్ కూడా ఆడనిచ్చారు.

**రెండు నుంచి ఐదువరకూ** మళ్ళీ క్లాసుకు హాజరు. ఐదున్నర నుంచి కాసేపు ఆడుకొని, ఆరున్నరకల్లా భోజనం పూర్తి చేయాలి. తాజా బ్రెడ్, కూరా– ఇవీ రాత్రి భోజనం.

**– ఏడు నుంచి గంటసేపు** ఆధ్యాత్మిక ప్రవచనం కానీ గోష్ఠి ప్రభువు తీసుకొనేవారీ క్లాసుని. ఎనిమిదింటికి అందరూ మంచం ఎక్కాల్సిందే. నీళ్ళకి కిట కిట కాబట్టి రోజు విడిచి రోజు స్నానం చేసేవారు. అలాగే రోజువిడిచి రోజు బట్టలు వుతికేవారు.

బాబావారు ఆశ్రమం పిల్లలు అందర్ని సమభావంతో చూసేవారు. వొకరు ఎక్కువ మరొకరు తక్కువ అని లేదు. డబ్బున్న కుటుంబం పిల్లాడైనా, పేద పిల్లాడైనా అందరూ వొక్కటే ఆయనకి. డబ్బున్న వాళ్ళ పిల్లలకి ఇంటి దగ్గర నుంచి చాక్లెట్లు, బిస్కెట్లు వచ్చేవి. ఐతే బాబా వాటిని అందరికీ పంచేవారు. ఒకవేళ ఆ వచ్చిన బిస్కెట్లు సరిపోవనిపిస్తే, వాటిని పంచేవారు కాదు ప్రక్కన పెట్టేవారు. మళ్ళీ ఎక్కడి నుంచైనా, బిస్కట్లు రాగానే, పాతవి, కొత్తవి కలిపి సమంగా పంచేవారు.

హజరత్ బాబాజాన్ హైస్కూల్లో పాఠాలు గవర్నమెంట్ సిలబస్ ప్రకారం చెప్పేవారు. ఇంగ్లీషు, చరిత్ర, భూగోళం, గణితంతో పాటు పురాణాలు ఇతిహాసాలనుంచి ఆధ్యాత్మిక విషయాలు భోధించేవారు. అంటే క్లాసులో పాఠాలు వో ప్రక్క చెప్తుంటే, మరో ప్రక్క బాబా పిల్లలతో తమ ఆంతరంగిక కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా చేసేవారన్నమాట.

ఆశ్రమంలో హై స్కూల్లో మూడు భాషలపిల్లలున్నారు. గజరాతీ, మరాఠీ, పరిష్యన్





– ఇవే వీరు మాట్లాడే భాషలు. అందుకని ఆ మూడు భాషల్లో క్లాసులు జరిపేవారు. సోమవారం అందరిచేత బాబా ప్రవచనాలు చదివించేవారు. ఇవి కొత్త ప్రవచనాలు కాదు. అప్పటికే పుస్తకరూపంలో వచ్చినవి. మిగిలిన రోజుల్లో ఏ భాష వారికి తగ్గట్టు వారి ప్రాంత ఋషులు, సద్గురువుల సూక్తులు చదివించేవారు.

మరాఠీల సంగతి తీసుకోండి. వాళ్ళకి మంగళవారం నాడు ధ్యానేశ్వర్, స్వామి రామ తీర్థ, స్వామి రామ్‌దాస్ (దశ బోధనుంచి) తుకారం, వివేకానందుల సూక్తులు చెప్పేవారు.

బుధవారం నాడు భగవద్గీత చదివించేవారు. ఉపనిషత్తులసారం భోధించేవారు. జొరాష్టరు మతస్థుల పవిత్రగ్రంథం అవెస్తా, సూఫీ భక్తి మార్గం భోధించిన ముస్లిమ్ వేదాంతుల సాహిత్యం చదివించేవారు. గురువారం ఆధ్యాత్మిక సంగతులు చేప్పేవారు. ఒకటి, రెండు, మూడు శతాబ్ధాల్లో క్రైస్తవ జ్ఞానులు చేసిన బోధనలు చదివించేవారు సూఫీ సాహిత్యం, భగవద్గీత, ఇల్మా–ఇ–ఇజాద్ (ధ్యానయోగా) కబీరు సూక్తులు కూడా గురువారం బోధనాంశాలు.

శుక్రవారం నాడు కూడా ఇవే బోధనాంశాలు. మరి శనివారం, సోమవారం నాడు లాగా మూడు భాషల వారికీ ఒకే అంశాలు చెప్పేవారు. జొరాస్టరు, బుద్ధుడు, క్రైస్తు, మహమ్మదు ప్రవక్త, చైతన్య ప్రభు, రామకృష్ణ పరమహంస, తుకారం అజ్మీరులోని ఖ్వాజా అహమ్మద్ చిస్తీ, క్రైస్తవమత ప్రచారకుడు అయిన ఫ్రాన్సిస్ జేవియర్, జొరాస్టరియన్‌ల గురువు హజరత్ అజర్ తైవాన్‌ల జీవిత చరిత్రలు చదివించేవారు.

పరిష్యన్ పిల్లలకి అదనంగా మరికొన్ని విషయాలు వుండేవి. ఇవి నౌసార్ – ఎ–ఖుస్రూ, సెలావీల కవితలు, బ్రహ్మైక్యం పొందిన రసీదేగాన్, నెగారెషారేఖుదా, షారేఖ్వాజా చిస్తీల జీవిత గాథలు. ఆదివారంనాడు ప్రపంచ మతాల అధ్యయనం అందరిచేత చేయించేవారు. పరిష్యన్ పిల్లలకి అదనంగా మరో అంశం వుండేది. అది ఫల్సాఫే– మహ్జబె– ఆలమ్. అంటే ప్రపంచంలోని వివిధమతాలు చెప్పే వేదాంత భేరి.

గుజరాతీ పిల్లలకు మంగళవారం పాఠ్యాంశం. స్వామి రామతీర్థ, స్వామి వివేకానంద, గౌస్ ఆలీషాల బోధనలు, ఉపాసినీ మహారాజ్ జీవిత చరిత్ర. బుధవారం నాడు దాసాతీర్, ఇల్మెక్షానూమ్‌ల రచనలు, జీవిత ధ్యేయం గురించి జొరాస్టరు చేసిన బోధనలు చదివించేవారు. గురువారం వచ్చేసరికి పాఠ్యంశాలు కొంచెం మారేవి. ఆవేల్టి ఆధ్యాత్మిక సంగతులు ప్రధానంగా సూఫీ సాహిత్యం, భగవద్గీత, ఇల్లా–ఇ–ఇజాల్ (ద్యానయోగా) కబీరు కవితలు, క్రైస్తవులు, మహమ్మదీయు జ్ఞానులు బోధనలు ఏదో ఒకటి. ఇవే పాఠ్యాంశాలు శుక్రవారం నాడు కూడా వుండేది. ***(సశేషం)***

# జమా ఖర్చులు

**2008 జనవరి నుండి డిశంబరు వరకూ**

| జమలు | | జమలు | |
|---|---|---|---|
| 1. వార్షిక సభ్యత్వం | 57,105.00 | ప్రింటింగ్ చార్జి | 70,120.00 |
| 2. డొనేషన్లు | | పోస్టేజి | 5200.00 |
| బి.క్రిష్ణయ్య | 1000.00 | డిటిపి చార్జీ రూ.600x12 | 7200.00 |
| కుమారి రేఖాసింగ్ | 1000.00 | కవర్లు కొనుగోలు | |
| జి. సుబ్బారావు, విశాఖ | 700.00 | @ 1000 No's : 265/- | |
| | 2700.00 | 25,000 Nos | 6,500.00 |
| 3. మెహెర్ దర్శన్ | | మెహెరాబాద్‌లో | |
| అమ్మకం ద్వారా | 150.00 | | |
| లోటు | 29,665.00 | ఎగ్జిబిషన్ స్టాల్ ఖర్చు | 600.00 |
| | **89,620.00** | | **89,620.00** |

**జమలు:** వార్షిక సభ్యత్వం రూపేణా కొందరు 100/- మరికొందరు 200/- పంపినారు. 2008 జనవరి నుండి డిశంబరు దాకా మొత్తం వార్షిక సభ్యత్వం పంపినవారు 563 మంది. కాగా మాస పత్రికకు రూ.2700/- విరాళాలుగా అందినాయి.

**ఖర్చు:** 2008 జనవరి, ఫిబ్రవరి నెలలో 1200 కాపీలు చొప్పున ప్రచురించడమైంది. 2008 మార్చి - సెప్టెంబరు నెలలలో 1300 కాపీలు, 2008 అక్టోబర్ - డిశంబరు లలో 1400 కాపీలు ప్రచురించడమైంది. ప్రతి 1000 సంచికలకు 4400/- రూపాయలు చొప్పున ప్రతి అదనపు 100 పత్రులకు రు.440/- చెల్లిస్తున్నాము.

హైదరాబాద్‌లోని శ్రీ సాయి శ్రీనివాస ప్రింటర్స్, ఖైరతాబాద్ ఫోన్: 040-23392566 వారు ప్రతినెలా ప్రింట్‌చేసి అందజేస్తున్నారు. మొత్తం ఖర్చు రూ.89,620/-. జమలు రూ. 59,955/-. కాగా లోటు రూ.29,665/-

### జీవిత సభ్యులు

1. 2008 ఏడాది మొత్తం జీవిత సభ్యత్వం రూ. 98,260/- అందినాయి.
2. జీవిత సభ్యులు చెల్లించిన మొత్తాన్ని నేరుగా ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో జమ చేయబడుతోంది. అకౌంట్ నెం.ఎబిఫ్ఎస్ /01/20060004





3. బ్యాంకు డిపాజిట్‌లపై వచ్చే వడ్డీని సయితం నేటివరకూ పత్రికా ఖర్చులలో వినియోగించలేదని మనవి.

జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలన్నీ ఎప్పటికప్పుడు ప్రతినెలా మెహెర్‌బాబా సంచికలో ప్రచురిస్తూ సంబంధితులందరికీ తగిన సమాచారం అందజేస్తున్నాము.

### బ్యాంకు ఖాతాలలో జమ అయిన నగదు- వడ్డీలతో కల్పి వివరాలు

**1. పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్స్ స్కీమ్**

అకౌంట్ నెం.13832, ఎర్రమంజిల్ పోస్టాఫీస్
రికరింగ్ డిపాజిట్‌లో 23.1.2006 నందు — రూ.3,00,000/-
కాగా ఈ డిపాజిట్‌పై ప్రతి నెలా రూ. 2000/- వడ్డీ వస్తుండగా దానిని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ పథకం అకౌంట్ నెం.682894లో జమ చేయబడుతున్నది.
23.1.2006 నుండి 17.12.2008
వరకు మొత్తం వడ్డీ రూపంలో జమయినది. — రూ.70,106/-

**2. ఆంధ్రాబ్యాంక్, గగన్‌విహార్,**

ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్ నెం. 206659 నందు
ఒక సంవత్సరానికి (12.09.2008 నుండి 16.10.2009 వరకు) — రూ.2,45,000/-
గాను నిల్వ చేయడమైంది. దీని మెచ్యూరిటీ వాల్యూ రూ.2,72,984/-.

**3. ఇటీవల డొనేషన్స్ రూపంలో**

శ్రీమతి ఎమ్.శారద, యాప్రాల్ యిచ్చిన విరాళం రు.10,000/- మరియు
జీవిత సభ్యులు పంపిన నగదు రూ.10,000/- తో జతచేసి మొత్తం — రు.20,000/-
ఎస్.బి.హెచ్, యం.సి.హెచ్. బ్రాంచ్, ట్యాంక్‌బండ్ రోడ్, ఎఫ్.డి.నెం.675994
నందు 33 నెలలకు గాను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమైంది. దీని
మెచ్యూరిటీ వాల్యూ రూ.27,070/-. — రు.6,35,106/-

పత్రికా నిర్వహణలో ప్రతి ఏటా రమారమిన రు.30 వేలు నుండి రు. 40 వేలు లోటు వస్తున్నప్పటికీ, ఆలోటును పత్రిక వ్యవస్థాపకులు శ్రీ దశిక ప్రసాదరావు గారి కుమారుడు శ్రీ దశిక మెహెర్‌బాబా, (యు.ఎస్.ఎ.) భర్తీ చేస్తున్నాడని మనవి.

ఐతే, జీవిత సభ్యులు చెల్లిస్తున్న నగదుపై వచ్చే వడ్డీని పత్రికా నిర్వహణలో వినియోగించితే, ఆ లోటు కనిపించకపోవచ్చని పాఠకులు గమనించగలరు. కానీ, పత్రికకు ఆర్థిక పరిపుష్టి సంతరింపజేయాలన్న లక్ష్యంతో, భవిష్యత్తులో మరింత శోభాయమానంగా పత్రిక వెలుగులు వెదజల్లాలన్న ఆకాంక్షతో జీవిత సభ్యులు చెల్లించిన నగదును వడ్డీని యావత్తూ పత్రిక ఖర్చులో వినియోగించడం లేదు. వార్షిక సభ్యులు

చెల్లించే నగదు, అందిన విరాళాలను మాత్రమే పత్రికా ఖర్చులకు ఉపయోగిస్తున్నామని పాఠక మహాశయులు సహృదయంతో గమనించగలరు.

చివరిగా మెహెర్‌బాబా పత్రిక రాబోయే తరాలకు అందించాలని ఆకాంక్షించే వారు జీవిత సభ్యత్వం (డొనేషన్లు ఏమైనా?) పంపగలరు.

అలాగే కనీసం ఈ తరంలోనైనా పత్రిక పురోభివృద్ధి కాంక్షించేవారు వార్షిక సభ్యత్వం సక్రమంగా చెల్లించ ప్రార్థన.

## మరో రెండు ముఖ్య విషయాలు

మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపనలో ఎలాంటి లాభాపేక్ష లేదు. జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలు ప్రతినెలా పత్రికలో ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్నాం. జీవిత సభ్యత్వం చెల్లించిన వారికి పత్రికా నిర్వహణలో ఏదేని కారణంగా వారి చెల్లించిన నగదు వాపసు కోరితే అసలు మొత్తాన్ని వడ్డీలేకుండా వాపసు తక్షణం పంపగలమని విజ్ఞప్తి చేస్తున్నాము.

వార్షిక, జీవితసభ్యులు సంఖ్య క్రమేణా పెరుగుతున్న కారణంగా పాఠక మహాశయులందరి పక్షాన శ్రీ ఎన్. మహేశ్వర రావు, సికింద్రాబాద్ ఫోన్.-040-27964050, 9441218841 గారి ద్వారా జమా-ఖర్చులన్నింటినీ మరోమారు పరిశీలింపజేయడమైందని తెలియజేసుకుంటున్నాము. మీ అభిప్రాయాలు - సూచనలు సలహాలు మాకెల్లప్పుడూ మార్గదర్శకాలు.

పైన పేర్కొన్న జమాఖర్చుల వివరాలు, బ్యాంకు నిల్వలు, పోస్టాఫీసు-బ్యాంక్ పాస్‌బుక్కులు, జీవిత, వార్షిక సభ్యుల అడ్రస్సులు అన్నీ www.srimeherbaba.com లో ఉంచడమైంది. దయచేసి మెహెర్‌బాబా వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. పత్రికలో స్థలాభావం వల్ల ప్రచురించడం వీలుకాలేదని పాఠకులు దయచేసి గమనించగలరు.

# గతం భవిష్యత్తుకు మార్గదర్శకం

### మెహెర్‌బాబా మాసపత్రిక 2008 సంచికల ఆధారంగా సమీక్ష

2008వ సంవత్సరం ఘనంగా జ(క)రిగిపోయింది. మే 3-4 తేదీలలో చెన్నైలో రెండ్రోజుల మెహెర్‌బాబా సహవాస్ ఆద్యంతం కదురమ్యంగా జరిగింది. జూన్ నెలలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన **అవతారుని మై విష్** సహవాస్, స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న సోదరద్వయం సోరబ్- రుస్తుంలు- తెలుగు బాబా ప్రేమికుల్ని తమ సరస





చతుర గంభీర సంభాషణా చాతుర్యంతో ఓలలాడించారు. అలాగే, హైదరాబాద్‌లోని జూబ్లిహిల్సు సెంటర్‌లో అక్టోబర్ నెలలో దారా ఇరానీ- అమృత్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మెహెర్ ప్రేమిక సహవాస్, భైరమంగళకు బెంగుళూరు నుంచి పాదయాత్ర (అక్టోబర్ 18) నవంబర్‌లో విజయవాడ సహవాస్, మెహెరాబాద్‌లో ఆంధ్రుల రెస్ట్‌హౌస్‌కు భావూజీచే శంఖుస్థాపన (అక్టోబర్ 9) మెహెరాబాద్‌లో మెహెరుని స్వర్ణోత్సవ వేడుకలు (ఫిబ్రవరి 15-17) 2008 సంవత్సరంలో మరువలేని కార్యక్రమాలుగా పేర్కొనాలి.

బాబా ప్రేమలో మునిగితేలిన పెద్దలు బందెల బాపిరాజుగారి గురించి (2008 జనవరి సంచికలో), నమ్మలేని నిజం - మెహెర్‌మాయ (ఏప్రిల్), ఫ్రీనీ నాలవాలా బెంగుళూరు (మే), లక్ష్మీకాంత్ థాడే (జూలై), గురించి అలాగే ఎం.ఆర్.ధాకే ఫాల్కర్ అవతారునితో అనుబంధం- ధారావాహికంగా (సెప్టెంబరు నుండి డిశంబరు) ప్రచురించిన విశేష వ్యాసాలను పాఠకులు బాగా ఇష్టపడ్డారని సమాచార భోగట్టా.

ఈ విషయంలో ఒక్కమాట, 2002 నుండి 2008 డిశంబరు దాకా ప్రత్యేక వ్యాసాలుగా ప్రచురించిన ప్రముఖుల- విశేష జీవన రేఖాచిత్రాలను ఒక ప్రత్యేక సంచికగా ప్రచురించే ప్రయత్నం ఒక కొలిక్కి వచ్చింది. ఆ పుస్తక ప్రచురణ 2009 లోగా పూర్తిచేసి, మెహెర్ పాఠకులందరికీ అందజేయ్యాలన్నదే ఈ నూతన సంవత్సరంలో మీ అందరి పక్షాన మెహెర్‌బాబా మాసపత్రిక తీసుకున్న తొలి నిర్ణయిమని తెలియజేసుకుంటున్నాము.

ఐతే, పలు విషాద సంఘటనలూ 2008లో చోటు చేసుకున్నాయి. బాబా ప్రేమికులు శ్రీ కె. అప్పారావు, హైదరాబాద్, మే నెలలో చెన్నై సహవాస్‌కు హాజరయిన పిదప, గొప్ప రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వారి మామగారు శ్రీ తోట పద్మనాభంగారు ఈ దురదృష్టకర సంఘటనానంతరం. బాబాలో లీనమయ్యారు.

అలాగే, పూనే సెంటర్, కార్యదర్శి, శ్రీ కె.కె.రామక్రిష్ణన్ (ఏప్రిల్ 29), "అవతార్ మెహెర్" - మాసపత్రిక సంపాదకులు శ్రీ జి.వి.జి.కె.చంద్రమౌళీశ్వరరావు, (మే 12), డా॥ కూర్మాచలం (ఏప్రిల్ 23), శ్రీమతి అమ్మాజి (విజయవాడ) బాబా నామస్మరణతో 2008 అవతారుడ్ని చేరుకున్నారు. చివరిగా, మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యుల వివరాలన్నింటినీ సెప్టెంబర్ 2008 సంచికలో జిల్లాలవారీగా సభ్యుల పరిశీలనార్థం ప్రచురించాం!! ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదులు రాలేదు.

ఫిర్యాదులు లేకపోవడమే గొప్ప ప్రశంశలుగా భావిస్తూ, 2009లో కూడా ఇలాగే కొనసాగాలని అందుకు పాఠకులందరి సహకారం అర్థిస్తూ, జై మెహెర్‌బాబా

**- మల్లాది కృష్ణానంద్**

# 'మెహెర్ నిలయం'

## విశాఖ సెంటర్ పునః ప్రారంభం.

*(విశాఖ నుంచి శ్రీ టి.డి.ఎస్.మూర్తి, శ్రీ ఎల్.వి.ఆర్. మూర్తి, విజయనగరం నుంచి శ్రీ సి.వై.చింతామణి)*

విశాఖపట్నం సింధియా కాలనీలో గల మెహెర్‌బాబా కేంద్రం "మెహెర్ నిలయం"ని దాదాపు పునః నిర్మించి జనవరి 4న, అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్ సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్. బి. కల్చూరీచే లాంఛనంగా ప్రారంభించారు.

1970 దశకంలో తొలిసారిగా నిర్మించిన విశాఖ కేంద్ర భవనానికి నేడు అనేక మరమ్మత్తులు అవసరమొచ్చాయి. దాదాపు అధిక మొత్తం ఖర్చుచేసి, మెహెరాబాద్‌లో బాబా సమాధి పైభాగాన గల 'డోమ్' ఆకృతిలో మొదటి అంతస్థు నిర్మాణంతో పలు మరమ్మత్తులు చేపట్టి, ఒక నూతన ప్రార్థనామందిరంగా తీర్చిదిద్దామని కార్యదర్శి శ్రీ ప్రకాశ్ మెహెర్ తెలిపారు.

సెంటర్ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా రెండ్రోజుల ప్రేమిక సహవాస్‌ను జనవరి 3,4, తేదీలలో ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాలకు రాష్ట్రంలోని సుమారు 30 సెంటర్‌ల నుండి వెయ్యి మందికి పైగా బాబా ప్రేమికులు హాజరయ్యారు. కాగా, జనవరి 3న 'మెహెర్ నిలయం' మేడపై 'డోమ్' - సమీపంలో బాబా సంకీర్తనా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సి.వై.చింతామణి, విజయనగరం బృందంలో ఉమ& రమలతో పాటు చక్కని ఆర్కెస్ట్రా సహకారంతో అవతారుని గీతాలు వారు ఆలాపించారు. అలాగే, శ్రీ రాజేంద్ర మెహెర్- ఝాన్సీ కేంద్రం, శ్రీ అభయ్ ఉభాలే & పార్టీ- విశాఖ కేంద్రం వారి ఘజల్సు- కవ్వాలీలతో బాబా ప్రేమమయ వాతావరణంలో బాబా ప్రేమికులు ఎంతగానో ఆనందించారు.

ఆదివారం జనవరి 4 ఉదయం 9 గంటలకు మెహెరాబాద్ నుంచి విచ్చేసిన శ్రీ మెహెర్‌నాథ్.బి. కల్చూరీ సెంటర్‌ను స్థానిక బాబా ప్రేమికులందరికీ లాంఛనంగా ప్రారంభించి అంకితమిచ్చారు. అంతక్రితం కమోడోర్ నరేష్ కుమార్ (విశిష్ట సేవా మెడల్ గ్రహీత) చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్, హిందూస్థాన్ షిప్ యార్డు, అవతారుని సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం, శ్రీ టి.డి.యస్. మూర్తి, సహవాస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సహవాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, మెహెరాబాద్ నుంచి విచ్చేసిన





మెహెర్‌నాథ్‌తో పాటు, శ్రీ టోనీ గ్రేస్ (యు.ఎస్.) శ్రీ ఏ.ఎస్.జగన్నాథం (హైదరాబాద్), శ్రీ వై.ఎస్. రావు శ్రీ త్రినాథ్ రథో, డా॥ టి.పి.గాంధీ (ప్రిన్స్‌పాల్, మిమ్స్, విజయనగరం) తదితరులు పాల్గొని అవతారుని విశిష్టతపై ప్రసంగించారు.

ప్రారంభోపన్యాసంలో శ్రీ త్రినాథ్ రథో చమత్కారంగా, అవతార్ మెహెర్‌బాబా తన ప్రేమికుల్ని ఎంతగా ప్రేమిస్తాడో అదేవిధంగా తిరగలిలో బియ్యం విసిరిన మాదిరి చేస్తాడని అన్నారు. అంటే తిరగలిలో వేసిన బియ్యం పిండయిపోయినట్లు, ప్రేమికుడు తానుగా అన్నీ మరచిపోతాడు. **"తానూ - భగవంతుడు వేరుకాదన్న జ్ఞానం (I am the One)** కల్గించేలా బాబా సహకరిస్తారన్నారు. అలాగే తిరగలిలో వేసిన బియ్యం పిండయిపోగా, ఇరుసన చేరిన కొన్ని బియ్యం మాదిరి, బాబా దరిచేరిన వారిని - ఆయన వారిని ఎంతో క్షేమంగా పరిరక్షిస్తారని శ్రీ రథో వివరించారు.

### బాబా సెంటర్లు అందరివీ

ఈ సహవాస్‌లో పాల్గొన్న ముఖ్య అతిథి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ తన చిన్న నాటి నుండీ మెహెర్‌బాబాతో గల సన్నిహిత సంబంధాన్ని వివరించారు.

మెహెర్‌నాథ్ తనకు 10 సంవత్సరాల వయస్సులోనే మెహెరాబాద్‌లో ప్రత్యేకంగా తన కోసం బాబా కేంద్రం నొకదాన్ని ఏర్పాటు చేసుకున్నానన్నారు. ఈ కేంద్రాన్ని మెహెర్‌బాబాచే ప్రారంభింపజేశానన్నారు. ఐతే, తాను నిర్వహించబోయే మెహెర్ సెంటర్‌లలో తన అక్కయ్యకు గానీ, కనీసం తల్లిని గానీ ప్రవేశించకూడదని తనకు తప్పించి ఇతరులెవ్వరికీ ఆ బాబా సెంటర్‌లో ప్రవేశానికి అనుమతి లేదని తాను ముందుగా ఆనాడు హెచ్చరించానన్నారు. దాంతో మా అమ్మగారు ఈ విషయంపై బాబాకు స్వయంగా ఫిర్యాదు చేశారు. అప్పుడు బాబా నన్ను పిలిచి బాబా సెంటర్ అంటే అందరికీ ప్రవేశం వుండాలి. నీ ఒక్కనికే అంటే అది బాబా కేంద్రం ఎలా అవుతుంది. అలాంటి కేంద్రాన్ని నేను ప్రారంభించనని బాబా స్పష్టం చేశారు. అప్పుడు- నా తప్పు తెలుసుకుని సెంటర్‌కు అందరూ రావచ్చని బాబాతో చెప్పాను. బాబా సంతోషించి, నా కోర్కమేరకు మెహెరాబాద్‌లో కేంద్రాన్ని ప్రారంభించారు.

మెహెర్‌బాబా కేంద్రాలు యావన్మంది ప్రజలకు సంబందించినవని, బాబా తనకు తెలియజేశారని మెహెర్‌నాథ్ ఆనాటి జ్ఞాపకాలను వివరించారు.

### డాక్టర్ సిడి

అలాగే మరొక సంఘటనలో బాబా తన భక్తుల మనస్సును ఎన్నడూ నొప్పించరనే విషయాన్ని తెలియజేస్తూ ఇలా చెప్పారు. నాగపూర్ విశ్వవిద్యాలయంలో గొప్ప ప్రొఫెసర్ డా॥ సి.డి.దేశముఖ్. వీరి గురించి బాబా ప్రేమికులకు బాగా తెలుసు. మెహెర్‌బాబాని సాక్షాత్తూ భగవంతునిగా నమ్మి- ఆరాధించిన గొప్ప వ్యక్తి డా॥ సి.డి.దేశ్‌ముఖ్. ఈయన

వీలు చిక్కినప్పుడల్లా– నాగపూర్ నుంచి మెహెరాబాద్‌కు కానీ లేదా బాబా ఎక్కడ వుంటే అక్కడకు, కొన్నిసార్లు ముందుగా అనుమతి లేకుండా బాబా దర్శనం కోసం వచ్చేవారు.

అలా ఒక సందర్భంలో బాబా ఒక దర్శన కార్యక్రమంలో చాలా బిజీగా ఉన్న సమయంలో డా॥ సి.డి.దేశ్‌ముఖ్ వచ్చారు. మేం చిన్న పిల్లలమే కానీ, వాలంటీర్లుగా ఈ కార్యక్రమంలో ఉన్నాం. డా॥ సి.డి. అలా వచ్చి, బాబాతో ఒక్క నిముషం టైం ఇప్పించండి. కేవలం దర్శనం చేసుకుని వెళ్ళిపోతానన్నారు.

డా॥ సి.డి. నాగపూర్ విశ్వ విద్యాలయంలో భారతీయ ఫిలాసఫీ అధ్యాపకులు– తరచు బాబాను కల్సినప్పుడల్లా అనేక ఆధ్యాత్మిక ప్రశ్నలతో బాబా సమయం ఆయన తీసుకునేవాడు.

ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ– డా॥ సి.డి చాలా టైం తీసుకుంటాడని, ఇప్పుడు కుదరదని, బాబా కబురు పంపినా ఒక్క నిముషం చాలని బ్రతిమలాడి బాబా దర్శనం కోసం అనుమతిపొంది బాబా దగ్గరకు వెళ్ళారు.

తీరా బాబా దర్శనం చేసుకున్నాక– వెంటనే అందరిలా ఆయన వెనుతిరగలేదు. మరి ఏం చేశారు అంటే, "నా భార్య ఇందుమతి కొన్ని బాబా లాకెట్లు– నా చేతి కిచ్చి పంపిందని బాబాతో అన్నాడు" వాటిని నాగపూర్‌లో పంచిపెట్టాలని ఆమె ఉద్దేశ్యం. ఆ లాకెట్లును నీ మృదుమధుర దివ్య హస్తాలతో తాకి ఇస్తే ఆమె సంతోషిస్తుదని డా॥ సి.డి బాబాతో అన్నారు. సరే, తీసుకునిరా అని, బాబా అనుమతించారు.

ఆ 200 లాకెట్లు ఒక బ్యాగులో వున్నాయి. బాబా ఆ బ్యాగ్‌ని స్పృశించి తిరిగి డా॥ సిడికి ఇచ్చారు. ఐతే, అంటూ – డా॥ సి.డి. ప్రతి ఒక్క లాకెట్టు బాబా స్వయంగా స్పృశిస్తే బాగుంటుంది. ఇది ఇందుమతి కోరిక. మీరు అలాచేస్తే, ఆమె సంతోషిస్తుందన్నాడు. బాబా సరేనని, డా॥ సి.డి. తెచ్చిన ఆ 200 లాకెట్లను చేత్తో ఒక్కొక్కటిగా తీసి ఇస్తుంటే వాటిని తిరిగి బాబా చేత్తోతాకి ఆయన చేతికి ఇచ్చే సరికి సుమారు 45 నిముషాలు పైగా పట్టింది.

చూశారా– డా॥ సి.డి ఒక్క నిముషం దర్శనం కోసం వచ్చి– 45 నిముషాలు పైగా ఇక్కడ గడిపారు. అందుకే ఆయన్ని అనుమతించవద్దని హెచ్చరించానని బాబా నవ్వూతూ అన్నారు. బాబా ప్రేమమయుడు. నిరంతరం తన ప్రేమికుల్ని సంతోష పెట్టేందుకే ఆయన ఇష్టపడేవారని మెహెర్‌నాథ్ వివరించారు.

## చిన్ని విషయాల పట్ల కూడా శ్రద్ధ

మరో సందర్భంలో బాబా ప్రేమికులు శ్రీ సదాశివపేటేల్ ఒంటరి జీవితం గడుపుతుంటే మెహెర్‌నాథ్ లాంటి పిల్లవాడ్ని పెంచుకోమని బాబా ఆయనకు సలహా





ఇచ్చారన్నారు. సదాశివ పటేలు మగపిల్లలు వద్దు, ఆడపిల్లలయితేనే ముద్దు అన్నారని మెహెర్‌నాథ్ చెప్తూ, బాబా తన ప్రేమికుల చిన్ని చిన్ని విషయాలను కూడా పట్టించుకునేవారన్నారు.

## బాబా హాస్యం

బాబా హాస్య ప్రియులు– గొప్ప చమత్కారి. ఒక సందర్భంలో డా॥ సి.డి.ని పిసినారి వాడు – నాగపూర్ ప్రొఫెసర్ అని చమత్కరించారన్నారు. ఒక ప్రత్యేక రుతువులో లభించే, ద్రాక్ష మధుర ఫలాలను కేవలం పది అంటే పది పళ్ళను డా॥ సి.డి. తీసుకొచ్చి అవతారునికివ్వబోయారు.

దాంతో ఈ పది పళ్ళు మాకేం సరిపోతాయి. మండలి వారందరికీ ద్రాక్షలు ఇయ్యవా? అంటూ – ఈ ప్రొఫెసర్ మహాగొప్ప పిసినారి– అని బాబా అందర్నీ నవ్వించారని మెహెర్‌నాథ్ అన్నారు.

మండలి వారందరికీ ద్రాక్షలు ఇప్పించలేను బాబా. ఎందుకంటే ద్రాక్షలు చాలా ఖరీదు ఉన్నాయి. అంత ఖరీదు నేను భరించలేక పోయానని నిజం చెప్పిన ప్రొఫెసర్‌ని – బాబా నవ్వుతూ ఆలింగనం ఇచ్చారని మెహెర్‌నాథ్ చెప్పారు.

శ్రీ టి.పి.గాంధీ, ప్రిన్స్‌పాల్, మిమ్స్, విజయనగరం, మెహెర్‌నాథ్ ఆంగ్ల ప్రసంగాన్ని అందరికీ అర్థమయ్యేలా తెలుగులో తెలియచేశారు. ముందుగా శ్రీ వై.ఎస్.రావు, శ్రీ ఎ.ఎస్.జగన్నాథ్, శ్రీ టోనీ గ్రేస్ (అమెరికా) తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు.

అనంతరం, ఐదవ ఉత్తర ఆంధ్రా కోస్తా జిల్లాల మెహెర్ బాలల సహవాస్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం ఆరుగంటల దాకా నిర్వహించారు. చి॥ పి. సతీష్ మెహెర్ ఈ సహవాస్ నిర్వహించారు. 'సంఘర్షణ' మోనోయాక్షన్‌ను చి॥ సతీష్ ప్రదర్శన బాబా ప్రేమికులందర్నీ ఆకర్షించింది.

బాబా ట్రస్టు చైర్మన్ శ్రీ భావూకల్చూరీ మెహెరాబాద్ నుంచి ఒక సందేశం పంపారు. ఆ సందేశంలో బాబా ప్రసాదంతో పాటు ఒక గులాబీ పువ్వును కూడా పిచ్చేసిన బాబా ప్రేమికులందరికీ అందజేయమన్నారు. మెహెరుని దివ్యాశీశ్శులు ఈ గులాబీ పరిమళం ద్వారా అందరికీ అందుతుందని భావూజీ అన్నారు. మెహెర్‌బాబాను నిరంతరం హృదయం నిండా నింపుకొని, అంతా బాబా దయగా, **భగవంతుడు– నీవు, వేరు కాదు– ఒక్కటే** అన్న భావంతో మెలగాలని ఆయన తన సంక్షిప్త సందేశంలో పేర్కొన్నారు.

జనవరి 3,4 తేదీలలో పలు కార్యక్రమాలతో బాబా ప్రేమికుల సందడితో విశాఖ సాగర తీరం ప్రశాంతంగా అలరారిందని, కార్యదర్శి, ప్రకాష్ మెహెర్ అన్నారు. ●

# మా మాటలు

## అవతార్ మెహెర్‌బాబా చారిటబుల్ ట్రస్ట్, తెట్టెకుంట

తెట్టెకుంట గ్రామంలో మెహెరాబాద్‌లోని బాబా సమాధి నిర్మాణంను పోలిన తెట్టెకుంట బాబా సెంటర్ నిర్మాణం చేపట్టినట్లు స్థానిక సెంటర్ ట్రస్టు చైర్మన్ శ్రీ డి. ప్రభాకర్ రావు అన్నారు.

అవతార్ మెహెర్‌బాబా కార్యక్రమాలను 1999 నుండి తాము ఇక్కడ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. సుమారు 8 ఎకరాల పైగా గల భూమిని కరీంనగర్ జిల్లా కలెక్టరు-స్థానిక అవతార్ మెహెర్‌బాబా ట్రస్టుకు కేటాయించినట్లు ప్రభాకర్ రావు తెలిపారు. ఈ స్థలంలో మెహెరుని ప్రార్థనామందిరాన్ని, మెహెరాబాద్‌లోని బాబా సమాధిని పోలి నిర్మించినట్లు, అనంతరం, బాబా ట్రస్టు సభ్యులు శ్రీ జాల్ పి. దస్తూర్ 2003 జూన్ 17న ప్రారంభించారని ఆయనన్నారు. ఇక్కడి పరిసరాలు సయితం మెహెరాబాద్‌ను తలపింపజేసేలా వున్నాయి. ప్రస్తుతం ఈ ప్రార్థనామందిరాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధీనంలో తీసుకొనడమైంది. కాగా, అనేక అభివృద్ధి కార్యక్రమాలు సుమారు కోటి రూపాయల అంచనాలతో తెట్టెకుంట సెంటర్‌లో దేవాదాయ శాఖ వారి ప్రోత్సాహంతో చేపట్టినట్లు శ్రీ ప్రభాకర రావు తెలిపారు.

## యాత్రా స్పెషల్

అవతార్ మెహెర్‌బాబా సెంటర్ చారిటేబుల్ ట్రస్ట్, కరీంనగర్ ప్రతి సంవత్సరం లాగానే బాబా ప్రేమికుల సౌకర్యార్థం "జైబాబా యాత్రాస్పెషల్"ను అవతార్ మెహెర్‌బాబా 40వ అమరతిథి సందర్భంగా ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రా స్పెషల్‌లో పాల్గొను బాబా ప్రేమికులు తక్షణం తమ సీట్లు రిజర్వు చేసుకోవల్సిందిగా అవతార్ మెహెర్‌బాబా సెంటర్ చారిటేబుల్ ట్రస్ట్, 6-5-192, సింథ్ భవన్ ప్రక్కన, సాయినగర్, కరీంనగర్ కోరుతున్నారు.

## నడివయస్కుల వారికి ప్రత్యేకం

కోఠి సెంటర్ నిర్వాహకులలో ఒకరైన శ్రీమతి నోరి సూర్యనారాయణ దంపతులు - గతంలో మెహెర్ మహిళల సహవాస్ నిర్వహించారు. అలాగే బాలల మెహెర్ సహవాస్ పెద్దల సహవాస్, యువత సహవాస్‌లను ఘనంగా, విజయవంతంగా నిర్వహించారు.

అన్ని వయస్సుల వారికీ సమాన అవకాశం కల్పిస్తూ మెహెర్‌బాబా సందేశాలను చిన్ని నాటికలుగా, గేయరూపకాలుగా వీరు కదురమ్యంగా నిర్వహించారు. కాగా,





ఇటీవల 2008 డిశంబరు 27న కోఠి సెంటర్‌లో నోరి దంపతులు తిరిగి నడివయస్కుల వారిని ప్రోత్సహిస్తూ మెహెర్ సహవాస్ ఏర్పాటు చేశారు. మెహెర్‌బాబాతో పంచ సద్గురువుల సంవాదాన్ని ఒక **ప్రత్యేక షాడో ప్లేగా** రూపొందించి ప్రదర్శించారు. ఈ రూపకంలో బాబాజాన్‌గా డా॥ మీనాక్షమ్మ, మెహెర్‌బాబాగా మెహెర్ ప్రసన్న, శ్రీమతి శృతి, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ మురళీకృష్ణ, తదితరులు నటించారు. పాత్రోచిత సంభాషణలు శ్రీమతి జయశ్రీ, వాణి, శ్రీ రాధక్రిష్ణ సమకూర్చారు. శ్రీ ఎన్. ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మెహెరాబాద్ ఆసుపత్రిలో కంటి/ పంటి వైద్య సౌకర్యాలు

మెహెరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆసుపత్రిలో నేత్ర చికిత్స సౌకర్యం కల్పించడమైంది. నిత్యం 200 మంది కంటి పరీక్షలు జరుగుతున్నాయి. శ్రీ వెంకటస్వామి, హైదరాబాద్, శ్రీ పి.ఎస్.ఆర్. బోస్, రాజమండ్రి, శ్రీ ఎన్. మహేశ్వరావు, సికింద్రాబాద్, సుమారు రు. 80 వేలు విరాళం అందజేయగా కంటి చికిత్స సదుపాయాలు మెహెరాబాద్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడమైందని, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**దంత చికిత్స:** కాగా దంతచికిత్స సౌకర్యం కోసం సుమారు రు. 35 వేలు అవసరమవుతుంది. ఈ నగదు బాబా ప్రేమికులు ఎవరైనా విరాళంగా అందజేయగల్గితే తాము తగిన ఏర్పాట్లు చేయగలమని శ్రీ రావు తెలిపారు. ఉదార స్వభావం గల వితరణశీలురు ముందుకు రాగలరని శ్రీ రావ్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు శ్రీ వై.ఎస్.రావ్, మెహెర్ హెల్త్ సెంటర్, మెహెరాబాద్, అహ్మద్‌నగర్ - 414006 సంప్రదించగలరు.

## హైదరాబాద్ ఎగ్జిబిషన్‌లో మెహెర్‌బాబా స్టాలు

ప్రతి ఏడాది మాదిరిగానే హైదరాబాద్‌లో పారిశ్రామిక ఎగ్జిబిషన్‌లో అవతార్ మెహెర్‌బాబా స్టాలు ఏర్పాటు చేసినట్లు నోరి సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 7న డా॥ మీనాక్షమ్మ బాబా స్టాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

ఎగ్జిబిషన్ విచ్చేసే బాబా ప్రేమికులు మెహెరుని స్టాలు తప్పక సందర్శించవలెనని శ్రీ నోరి కోరారు. ఎగ్జిబిషన్‌లో మిని రైల్వే స్టేషన్‌కు దగ్గర్లో సాయిబాబా దేవాలయం ప్రక్కగా మెహెర్‌బాబా స్టాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ విషయంలో మరిన్ని వివరాలకు శ్రీ నోరి సూర్యనారాయణ, 040-24617119 సంప్రదించగలరు.

# శ్రీకాకుళంలో

అవతార్ మెహెర్‌బాబా శ్రీకాకుళం కేంద్రం ఆధ్వర్యంలో యువకులకోసం ప్రత్యేక ప్రేమిక సహవాస్ 21.12.2008 ఆదివారం స్థానిక బాబా కేంద్రంలో యువత నిర్వహించారు.

ఈ కార్యక్రమం ఉదయం 5 గం॥లకు నగర సంకీర్తతో ప్రారంభమైంది. శ్రీ మండవిల్లి సుబ్బారావు సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభమైన మెహెర్ ప్రేమిక సహవాస్‌లో ముఖ్య అతిథిగా శ్రీమతి ఎ. మెహెర్‌భాను, హైదరాబాద్, బి.సుమన్, డెంటల్ కాలేజి విద్యార్థి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సుమారు 200 మంది ప్రేమికులు పాల్గొన్నారు. యువతీ యువకులు బాబా జీవిత సంఘటనలపై విశిష్టంగా ప్రసంగించారు. శ్రీ బి.ఎస్.ఎస్.వి.ప్రసాదరావు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

సాయంత్రం 6.30 గంటలకు ప్రార్థనల అనంతరం సో॥ డి. మెహెర్ ప్రభాకర్ డ్యాన్స్ మాష్టర్ పర్యవేక్షణలో మెహెర్ నృత్య కళానికేతన్ పిల్లలచే చక్కని నృత్య ప్రదర్శన జరిగింది.

*– యస్వీ సత్యనారాయణ కార్యదర్శి– శ్రీకాకుళం కేంద్రం.*

# మంచిర్యాల

మంచిర్యాల సెంటర్ నందు ప్రేమికులందరం కల్సుకుని బాబా నామాన్ని కీర్తిస్తూ 2008 సంవత్సరంనకు ప్రేమతో వీడ్కోలు 2009వ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రేమిక సహవాస్ రాత్రి 10 నుండి 12.15 గంటల వరకు జరుపుకున్నాము

*– బైంసా బాలాజీ సింగ్, కార్యదర్శి*

# ఏకనామం

శ్రీ జనార్థన్ రావు, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మెడ్చల్ రోడ్‌లో గల వారి కుమార్తె గృహంలో 14.12.08వ మెహెరుని ఏకనామం ఘనంగా జరిగింది. అలాగే, 31.12.08 రాత్రి 10 గంటల నుండి 12 గంటల దాకా హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్‌లో గల శ్రీ రాఘవ, శ్రీ లక్ష్మీనారాయణ రావు గారింట్లో అవతారుని ఏకనామం నూతన సంవత్సర స్వాగత కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం తెల్లవారు ఝామున 5 గంటలనుండి 6 గంటలవరకు నగర సంకీర్తన కూడా నిర్వహించబడింది.





# కొవ్వూరులో మెహెర్‌నాథ్

బాబా రాత్రిళ్ళు నిద్రపోతారా? గురుక పెడతారా? అంటే గురకతో నిద్రపోతున్నారనుకున్నా ఆయనకు సమస్తం – అన్ని విషయాలు తెలుస్తాయని మెహెర్‌నాథ్ కల్చురీ కొవ్వూరు సహవాస్‌లో ఇటీవల అన్నారు. ఒక సందర్భంలో నైట్ వాచ్‌మెన్‌గా వున్న భావూజీ బాబా కాళ్ళు పడుతున్నారు. బాబా గురుకతో నిద్రలో వున్నారు. బాబా మంచి నిద్రలో వున్నారు కదా అని భావూజీ కొద్దిగా రిలాక్స్ అవుదామనుకునేంతలో బాబా చప్పట్లు కొడ్తూ– నీ కాలు జరిపిచూసుకో అని సంజ్ఞలతో బాబా అన్నారు. కాలు జరిపితే ఏముంది? పొడవాటి నల్లని సర్పం– భావూ కాలిదగ్గరకు వచ్చి చేరింది. ఆదమరచి వుంటే ఏమయ్యేదో?

మెలుకువగా వున్న వానికి తెలియనిది మంచిగా నిద్రలో వున్నారనుకున్న అవతారునికి అవగతమయిందని మెహెర్‌నాథ్ వివరించారు.

అలాగే మరో సందర్భంలో బాబా నిద్రపోతున్నారులే అనుకుని ఏరుచ్ చప్పుడు కాకుండా బాబా గదిలోకి వెళ్ళి, మందుల డబ్బాలోంచి జ్వరం మందు ఆర్నవాజ్– మండలి సభ్యురాలి కోసం తీసుకుని, హమ్మయ్య– బాబా గమనించలేదు, ఆయన్ని డిస్టర్బ్ చేయలేదనుకుంటూ గుమ్మంబయట కాలు పెట్టబోతుంటే, బాబా చప్పట్లు కొట్టి – నా గదిలో ఏం పని? అని ఏరుచ్‌ని ప్రశ్నించారు. అవతారునికి నిద్ర అనేది ఉండదు. ఆయన సర్వాంతర్యామి అని మెహెర్‌నాథ్ కల్చురీ వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ వై.ఎస్.రావ్, శ్రీ కె.పి.ఆర్ స్వామి, శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# రేఖాజీ

హైదరాబాద్‌లోని బాబా ప్రేమికురాలు కుమారి రేఖాసింగ్, బి.టెక్., విద్యార్థిని, క్రొత్తగా ఒక ఐటి సంస్థలో ఉద్యోగస్థురాలైంది. తన మొదటి నెల జీతంలోనించి వెయ్యి రూపాయలను మెహెర్‌బాబా సంచికకు విరాళంగా ఇస్తున్నానని ఆమె తల్లి శ్రీమతి టి. రాజేంద్రసింగ్ ద్వారా పంపారు. మెహెరుని దివ్యాశీస్సులు రేఖాజీకి అందుగాక !!

# శ్రీ టి.కె.

మెహెరాబాద్‌లోని ఎగ్జిబిషన్‌లో శ్రీ టి.కె. రామానుజం స్టాలును ఏర్పాటు చేయటంలేదని, బాబా లాకెట్లు, ఫోటోలు కావల్సినవారు దయచేసి అవతార్ మెహెర్‌బాబా ఇన్ఫర్‌మేషన్ సెంటర్ సందర్శించవల్సిందిగా కోరారు.

# జీవిత సభ్యత్వం

## 2008 నవంబర్-డిశంబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 00.12.2008 | భైంసా బాలాజీసింగ్, ఆదిలాబాద్ | రు. 500.00 |
| 2. | 00.12.2008 | రంగా వీరేశం, ఆదిలాబాద్ | రు. 500.00 |
| 3. | 00.12.2008 | కొమ్మర విశ్వేశ్వర్, ఆదిలాబాద్ | రు. 500.00 |
| 4. | 00.12.2008 | చెరుకుమల్లి దుర్గాప్రసాద్, నర్సారావుపేట | రు. 500.00 |
| 5. | 00.12.2008 | పి. మహేశ్వర్‌రావు, చిపురుపల్లి | రు. 500.00 |
| 6. | 00.12.2008 | ఎమ్.వి.వి.సుబ్బారావు, విజయవాడ | రు. 1000.00 |
| 7 | 00.12.2008 | డా॥ అశ్విని, హైదరాబాద్ | రు. 500.00 |
| 8 | 00.12.2008 | సి. కోటేశ్వరరావు, వైజాగ్ | రు. 500.00 |
| 9 | 00.12.2008 | వడ్డాది గోపాలరావు, విజయనగరం | రు. 500.00 |
| 10 | 00.12.2008 | సిహెచ్.వి.మెహెర్ జ్యోతి, గుజరాత్ | రు. 1000.00 |
| 11 | 00.01.2009 | చక్క వెంకట అంజన్ పాండురంగ విఠల్, చల్లపల్లి- | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 7,000.00** |

# S.M.S

యస్.యం.యస్. గ్రూపులో మీరూ సభ్యులుకండి!!

మెహెర్‌బాబా సమాచారం అందించండి!!

అలాగే, మెహెరుని సమాచారం అందుకోండి!

ఇందుకు మీరు చెయ్యాల్సిందల్లా కేవలం మీ మొబైల్ ఫోన్‌లో మెసెజ్ సెంటర్ కెళ్ళండి. JOIN అని Capital letters లో రాసి Single Space ఇచ్చి JAIMEHERBABA అని Capital lettersలో ఎలాంటి Space లేకుండా రాయండి. ఆ తర్వాత sent నొక్కి, Phone number ఇయ్యాల్సినచోట 567678 రాయండి. అంతే, JAIMEHERBABA- SMS గ్రూపులో సభ్యత్వం మీకు లభించినట్లే. ఇకపై మెహెర్‌బాబా సమాచారం - నిరంతరం మీకు అందుతుంటుంది.





## విజ్ఞప్తి

మీరు ఇటీవల చదివిన, బాబా సాహిత్యంలోని ఏదేని ఒకటి/రెండు అంశాలు మీకు నచ్చితే, ఆ అంశాలు బాబా ప్రేమికులందరికీ ఆసక్తికల్గించేదిలాగా వుంటే, ఆ సాహిత్యం ఇంగ్లీషులో వున్నాసరే- యధాతథంగా జిరాక్స్ ప్రతులు మాకు పంపండి!! మీ పేరున పలువురు పాఠకులకు అందజేసే ప్రయత్నం చేద్దాం!!

ఆ ప్రతులు మాకు పంపేముందు ఇంగ్లీషు మాలంకు సంబంధించిన సమాచారం క్లుప్తంగా తెలియజేయ్యాల్సింది. **- ఎడిటర్**

# మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మోగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డుపై రాసి బి. క్రిష్ణయ్య, ఫ్లాట్ నెం. 71, వాహినినగర్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, Ph: (R) : 27897163, cell: 9908210580. e-mail: krishna-budde@yahoo.co.in పంపవల్సింది.

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్:** **ఎడిటర్, మెహెర్‌బాబా,**
**యాప్రాల్, ఫ్లాట్ నెం.32, బాబాస్ హౌస్,**
**జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్-500 087,**
**ఫోన్: 99595-53218.**